కర్నూలు | నంద్యాల వార్త

23 జనవరి 2026 శుక్రవారం పేజీలు 4

సివిల్ పనులలో.. తనిఖీలు తప్పనిసరి

: అన్ని శాఖల సివిల్ పనుల్లో క్రమం తప్పని తనిఖీలు

కర్నూలు, జనవరి 22, ప్రభాతవార్త :

ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, ఆర్ డబ్ల్యూ ఎస్, ఏపిఏంఎస్ఐడిసి, ఏపిఈడబ్ల్యూఐడిసి తదితర శాఖలు చేపడుతున్న అన్ని రకాల సివిల్ పనుల్లో క్వాలిటీ కంట్రోల్ విభాగం క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏ.సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో వివిధ శాఖల సివిల్ పనుల పురోగతిపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం మంజూరు చేసిన పనులు నిర్దేశిత గడువుల్లో పూర్తి చేయడంతో పాటు ప్రతి దశలో నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. నాణ్యతలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా తప్పనిసరిగా క్వాలిటీ కంట్రోల్ పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. కర్నూలు-ఆదోని రహదారిపై చేపట్టిన ప్యాచ్ వర్క్ పనుల నాణ్యతను వెరిఫై చేయాలని ఆర్ అండ్ బి ఎస్ఈను కలెక్టర్ ఆదేశించారు. ఆర్ డబ్ల్యూ ఎస్ పరిధిలో జల్ జీవన్ మిషన్ కింద పెండింగ్‌లో ఉన్న ఇంటింటికీ కుళాయి కనెక్షన్లను మార్చి 31 నాటికి పూర్తి చేయాలని సూచించారు. స్వచ్ఛ భారత్ మిషన్ కింద చేపడుతున్న ఐహెచ్హెచ్ఎల్‌లు, కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్‌లను కూడా మార్చి నాటికి పూర్తి చేయాలన్నారు. పోషణ్ 2.0 కింద అంగన్వాడీ కేంద్రాలకు త్రాగు నీటి సౌకర్యాల కల్పనలో భాగంగా పెండింగ్‌లో ఉన్న మూడు కేంద్రాలకు తక్షణమే నీటి సౌకర్యాలు కల్పించాలని, అలాగే 22 అంగన్వాడీ కేంద్రాలకు టాయిలెట్ సదుపాయాలు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఏపిఈడబ్ల్యూఐడిసి కింద వసతి గృహాల్లో చేపడుతున్న మరమ్మతుల పనులను ప్రథమ ప్రాధాన్యంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఏపిఏంఎస్ఐడిసి

పరిధిలో కర్నూల్ మెడికల్ కళాశాలలోని గర్ల్స్ హాస్టల్‌లో టాయిలెట్లు, విండోల మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. క్రిటికల్ కేర్ బ్లాక్‌కు 1.9 కోట్ల రూపాయల విలువైన ఆక్సిజన్ పైప్‌లైన్ ప్రతిపాదనలు పంపినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సమావేశంలో పంచాయతీ రాజ్ ఎస్ఈ సుబ్బారాయుడు, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈ మనోహర్, ఏపిఏంఎస్ఐడిసి ఎస్ఈ ఇంద్ర, ఈఈ చిరంజీవులు, క్వాలిటీ కంట్రోల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

సాంకేతికతతో.. క్రైమ్ కంట్రోల్

: నేర నియంత్రణలో కఠిన చర్యలు : మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి

కర్నూలు, జనవరి 22, ప్రభాతవార్త :

నేరాల నియంత్రణ, పెండింగ్ కేసుల దర్యాప్తు, నేరస్థుల గుర్తింపులో సాంకేతికతను విస్తృతంగా వినియోగించాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలతో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు, హత్యలు, ప్రాపర్టీ, చీటింగ్, రోడ్డు ప్రమాదాలు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. కేసుల పరిష్కారానికి అవసరమైన సూచనలు, సలహాలు అందించారు. మహిళల భద్రతకు గట్టి చర్యలు తీసుకోవాలని, సచివాలయ గ్రామ, వార్డు మహిళా పోలీసులతో సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రతి రోజు కనీసం రెండు గ్రామాల్లో పర్యటించి, సమావేశాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. కేసుల దర్యాప్తులో నాట్ గ్రిడ్ వంటి ఆధునిక సాంకేతికతను వినియోగించాలని సూచించారు. పోక్సో కేసుల్లో తప్పనిసరిగా 60 రోజులలోపు చార్జ్ షీట్ దాఖలు చేయాలని, అలసత్వం వహిస్తే చార్జ్ మెమోలు జారీ చేస్తామని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్‌పై స్పెషల్ డ్రైవ్ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మిస్సింగ్ కేసులు, చీటింగ్ కేసులు, రోడ్డు ప్రమాదాలు, ఎస్సీ, ఎస్టీ కేసులు, ప్రాపర్టీ కేసుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. కేసులు చేధించి బాధితులకు న్యాయం జరిగేలా పనిచేయాలని అన్నారు. గత నెలలో వివిధ కేసుల్లో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డీఎస్పీలు బాబు ప్రసాద్, వెంకట్రామయ్య, దుర్గాప్రసాద్, హేమలత, భార్గవి, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

ఘోర.. ప్రమాదం..!

- ట్రావెల్స్ బస్సు అగ్నికి ఆహుతి..!
- బస్సు టైరు పేలి అంటుకున్న మంటలు.. ముగ్గురు మృతి
- లారీ డ్రైవరు, క్లీనర్ , బస్సు డ్రైవరు మృతి
- నెల్లూరు నుండి హైదరాబాదు వెళ్లుతుండగా.. ప్రమాదం
- 15 మందికి గాయాలు 21 మంది సేఫ్

నంద్యాల జిల్లా శిరువెల్ల మెట్ల వద్ద ట్రావెల్ బస్సు ప్రమాదానికి గురైంది. ఈ దుర్ఘటనలో ముగ్గురు మృతి చెందగా, ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. ట్రావెల్ బస్సు టైరు పేలడంతో అదుపు తప్పి ఎదురుగా వస్తున్న కంటైనర్‌ను ఢీ కొట్టింది. దీంతో ఇద్దరు డ్రైవర్లు, క్లీనర్ స్పాట్‌లోనే మృతి చెందారు.

నంద్యాల, జనవరి 22, ప్రభాతవార్త ప్రతినిధి :

ఏఆర్‌బీఏవీఆర్ ట్రావెల్స్ బస్ నెల్లూరు నుంచి హైదరాబాద్ వస్తున్నప్పుడు ప్రమాదానికి గురైంది. ప్రమాదం సమయంలో బస్‌లో 36 మంది ప్రయాణికులు ఉన్నారు. అర్ధరాత్రి నంద్యాల జిల్లా శిరివెళ్ల మండలం శిరివెళ్లమెట్ట వద్దకు వచ్చేసరికి ఘోరం జరిగింది. చాలా వేగంగా వెళ్తున్న బస్సు టైరు పేలడంతో దాన్ని డ్రైవర్ అదుపు చేయలేకపోయాడు. దీంతో డివైడర్‌ను దాటి అవతలివైపునకు దూసుకెళ్లింది.. డివైడర్‌ను దాటిన బస్సు అవతలి రూట్‌లో వస్తున్న కంటైనర్‌ను ఢీ కొట్టి ఆగింది. ఈ ప్రమాదంలో ట్రావెల్ బస్సు డ్రైవర్, లారీ డ్రైవర్, లారీ క్లీనర్ స్పాట్‌లోనే మృతి చెందారు. ప్రమాదాన్ని గమనించిన మరికొన్ని వాహనాల డ్రైవర్లు, ఇతరులు పరుగుపరుగున వచ్చి బస్సు అద్దాలు పగలగొట్టారు. అందులో ఉన్న ప్రయాణికులను రక్షించారు.

• వివరాలు 2లో

24న బంద్‌కు మాజీ ఎమ్మెల్యే.. సాయిప్రసాద్ రెడ్డి పూర్తి మద్దతు

: ఆదోని జిల్లా కోసం అంతా ఏకం కావాలి

ఆదోని క్రైమ్ జనవరి 22, ప్రభాతవార్త :

ఆదోనిని ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24న నిర్వహించ తలపెట్టిన బంద్‌కు ప్రజలందరూ స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆదోని నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వై. సాయిప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం జిల్లా సాధన జేఏసీ నాయకులు ఆయనను కలిసి మద్దతు కోరగా, ఆయన సానుకూలంగా స్పందిస్తూ ఉద్యమానికి తన పూర్తి సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదోని జిల్లాగా ఏర్పడితే ఈ ప్రాంత ముఖచిత్రం మారిపోతుందని పేర్కొన్నారు. జిల్లా కేంద్రం కావడం వల్ల పరిపాలన ప్రజలకు చేరువవడమే కాకుండా, కొత్త పరిశ్రమలు,స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని వివరించారు. అలాగే విద్యా, వైద్య రంగాల్లో మౌలిక సదుపాయాలు పెరిగి, వెనుకబడిన ఈ ప్రాంతం ఆర్థికంగా బలోపేతం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఆదోని భవిష్యత్తు కోసం, రాబోయే తరాల బాగు కోసం నిర్వహించే ఈ బంద్‌లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

రైతులకు అండగా కూటమి ప్రభుత్వం -ఎమ్మెల్యే

నందికొట్కూరు,జనవరి 22,ప్రభాతవార్త:

నిరంతరం కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రైతుల పక్షపాతి అని నియోజకవర్గం శాసనసభ్యులు గిత్తా జయసూర్య అన్నారు. గురువారం స్తానిక మార్కెట్ యార్డులో ఆంధ్ర ప్రదేశ్ మార్క్‌ఫెడ్ మరియు డీసిసి వారి ఆధ్వర్యంలో రైతు సేవా కొనుగోలు కేంద్రాల ద్వారా కనీస మద్దతు ధర రూ.8 వేలతో కందులు కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధరతో కొనాలని ముఖ్యమంత్రి దృషికి తీసుకెళ్ళామని దీంతో స్పంధించి రైతులు పండించిన పంటను మద్దతు ధరతో ఆదేశించారన్నారు. నియోజకవర్గంలో అన్ని మండలాలో ఎక్కడికక్కడే రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. కె.సి.కెనాల్ నీటిని వదిలేందుకు కూడ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. టిడిపి నాయకులు మాట్లాడుతు ఇంకా మొక్కజొన్న పంట నియోజకవర్గంలో చాల మండలాలలో ఉందని దానిని మద్దతు ధరతో కొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా సహకార మర్కెటింగ్ సోసైటి లిడిటెడ్ చైర్మన్ నాగేశ్వర్‌యాదవ్, మార్కెట్ యార్డు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి, రాష్ట్ర యాదవ సంఘం డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు, మార్క్‌ఫెడ్ అధికారి హరినాథ్‌రెడ్డి, ఏడిఏ గిరీష్, టిడిపి మండల కన్వీనర్లు మాండ్ర సురేంధ్రనాథ్‌రెడ్డి, కాతా రమేష్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, లింగస్వామిగౌడ్, పలుచాని మహేశ్వర్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జులు నారపురెడ్డి, శ్రీనివాసరెడ్డి, డిసిసి చైర్మన్ పరమేశ్వర్‌రెడ్డి, సోషైటి చైర్మన్లు హరిసర్వోత్తంరెడ్డి, మూర్తుజావలి, పి.శ్రీనువాసులు, డి.సి.మేనేజర్ రాజేష్, కౌన్సిలర్లు జాకీర్‌హుస్సేన్, బాస్కర్‌రెడ్డి, పట్టణ మహిళా అధ్యక్షురాలు మీనాక్షిదేవి, ప్రసన్న లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నాల్గవ స్లూయిస్‌పై చట్టపరమైన.. నిబంధనలు

అనుసరించి తదుపరి చర్యలు : జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల,జనవరి 22,ప్రభాతవార్త ప్రతినిధిః

మూసివేసిన నాల్గవ స్లూయిస్ పునరుద్ధరణకు న్యాయస్థానం ఉత్తర్వులకు లోబడి చట్ట పరమైన నిబంధనలను అనుసరించి తదుపరి చర్యలు తీసుకునే అంశాని న్ పరిశీలిస్తామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. గురువారం నంద్యాల మండలం కానాల చెరువును పరిశీలించిన జిల్లా కలెక్టర్ చెరువుకు సంబంధించిన నాల గ్వ స్లూయిస్ ప్రాంతాన్ని సందర్శించి కెసి కెనాల్ కార్యనిర్వాహక ఇంజనీర్ నుండి సంబంధిత సాంకేతిక పరిపాలనా వివరాలను అడిగి తెలుసుకున్నారు. కానాల చెరువు కింద మొత్తం మూడు స్లూయిస్‌లు ఉండగా ఈచెరువు ద్వారా సుమారు 800 ఎకరాల ఆయకట్టు సాగు లభ్యమవుతుందని ఈఈ ప్రతాప్ కలెక్టర్‌కు వివరించారు. గతంలో అనధికారికంగా నిర్మించబడిన నాల్గవ స్లూయిస్‌ను 2019లో న్యాయస్థానం జారీచేసిన ఉత్తర్వుల మేరకు మూసివేయడం జరిగిందన్నారు. మూసివేసిన నాల్గవ స్లూయిస్ పునరుద్ధరణకు సంబంధించిన రైతుల నుండి వినతులు అందిన నేపథ్యంలో ఈ అంశం పూర్తిగా న్యాయస్థాన పరిధిలో ఉన్నందని పేర్కొంటూ జిల్లా కలెక్టర్ పరిశీలన నిర్వహించి ప్రస్తుత పరిస్థితులు సాధ్య సాధ్యాలపై సంబంధిత శాఖాధికారుల నుండి నివేదికలు కోరారు.

అన్నివర్గాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

బేతంచెర్ల, జనవరి 22,ప్రభాతవార్తః

రాష్ట్రం అన్నివర్గాల అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక సుందరయ్య కాలనీలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో మంజూరైన సీసీరోడ్డు, బోరుబావికి ఆయన నగర పంచాయితీ కమిషనర్ హరి ప్రసాద్, పట్టణ కన్వీనర్ బుగ్గన ప్రసన్నలక్ష్మీ, మండల కన్వీనర్ యల్ల నాగయ్య, భీమేశ్వర్‌రెడ్డి, ఇతర నాయకులు అధికారులతో కలిసి భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలనే ఉద్దేశంతో పల్లె పండుగ కార్యక్రమం ద్వారా సీసీ రోడ్లను వేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే సుందరయ్య కాలనీలో రూ.25 లక్షల ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో సీసీ రోడ్డు వేయడం

జరుగుతుందని నాణ్యత లోపం లేకుండా రోడ్లు వేయాలని అధికారులకు, గుత్తేదారులకు సూచించారు. వారితో పాటు ఎంపీడీవో ఫజుల్ రహిమాన్, పీఆర్ ఏఈ మహేష్, కౌన్సిలర్ రామగోపాల్, ఎం నాగరాజు, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘోర ప్రమాదం తప్పించిన.. శిరువెళ్ల ప్రజలకు దన్యవాదాలు : మంత్రి బిసి

నంద్యాల, జనవరి 22,ప్రభాతవారప్రతినిధి :

నంద్యాల జిల్లాలోని శిరువెళ్ల మెట్ట వద్ద ఘోర రోడ్డు ప్రమాదమునుండి 36 మంది ప్రయాణికులను కాపాడిన శిరువెళ్ల ప్రజలకు రాష్ట్ర రోడ్డు భవనాలు,పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్దనరెడ్డి దన్యవాదాలు చెప్పారు. బుదవారము అర్ధరాత్రి నెల్లూరు నుండి హైదరాబాదుకు బయలుదేరిన ప్రవేటు ట్రావెల్ బస్సు శిరువెళ్ల మెట్ట వద్ద డ్రైవరు నిర్లక్ష్యం వల్ల డీవైండరును డీకోట్టగా మంటలు చేలరేగాయి. దీనితో లారీ డ్రైవరు, క్లినరు,బస్సుడ్రైవరు మృతిచెందారు.అయితే బస్సులో ఉన్న 36 మంది అర్థనాదాలు చేస్తుండటముతో గ్రామస్తులు స్పందించి 36 మంది ప్రయాణికులను కాపాడారు. ఈవిషయాలపై మంత్రి బిసి అరా తీసి నంద్యాల ప్రభాతవార్తప్రతినిదితో పోన్‌లో మాట్లాడుతూ శిరువెల్ల ప్రజలు ఘోరరోడ్డు ప్రమాదము జరుగ కుంగ 36 మంది ప్రయాణికులను రక్షించినందుకు ముందుగా వారికి దన్యవాదాలుచెప్పాలన్నారు. మృతి చెందిన బస్సు డ్రైవరు ఓబులేసు, లారీ డ్రైవరు, క్లినర్ మృతికి సంతాపము ప్రకటించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుబూతిని తెలిపారు.

శిరువెళ్ల బస్సు ప్రమాద ఘటనపై మంత్రి ఫరూక్ దిగ్భ్రాంతి

నంద్యాల,జనవరి 22,ప్రభాతవార్తప్రతినిధి

నంద్యాల జిల్లి శిరువెళ్ల మెట్ట వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదము అత్యంత హృదయ విచారకరమని రాష్ట్ర న్యాయ ముస్లీం మైనార్టి శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ అన్నారు. బస్సులో ప్రయాణిస్తున్న 36మందిని గ్రామనికి చెందని వారు రక్షించారు. ఈ విషయం తెలియడముతోమంత్రి యన్‌యండి ఫరూక్ గురువారము ఉదయమే హుటా హుటిన సంఘటన స్థలానికి చెరుకుని పరిస్థితిని సమీక్షించారు. అనంతరము బస్సుచ లారీడీకొట్టన విదానము అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భముగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లాను రోడ్డు ప్రమాదాలు వెంటాడుతున్నాయని గత నెలలో కర్నూలు వద్ద 19 మంది మృతి చెందగా నేడు ముగ్గురు అగ్నికిఅహుతి కావడముతో బాదాకరమని చెప్పారు.

ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు యాక్సిడెంట్‌లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

– ఘోర రోడ్డు ప్రమాదం చాల బాధకరం

– ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ

ఆళ్లగడ్డ, జనవరి 22, ప్రభాతవార్తః

ప్రేవేట్ ట్రావెల్స్ బస్సులు గత కొద్దికాలంగా అధికంగా యాక్సిడెంట్లకు గురవుతున్నాయని ప్రైవేట్ బస్సుల యాజమాన్యం తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ తెలిపారు. శిరివెళ్ల మెట్ట వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో కాలిపోయిన బస్సు కంటైనర్లను గురువారం ఎమ్మెలే్య భూమా అఖీల ప్రియ పరిశీలించారు. చనిపోయిన ముగ్గురు మృతదేహాలను చూసి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం నుండి ఆర్థికసాయం అందేలాగ కృషిచేస్తానన్నారు. క్షతగాత్రులకు మంచి వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. డ్రైవర్లకు విశ్రాంతి లేకుండా వెంట వెంటనే డ్యూటీలకు పంపడం వల్ల యాక్సిండెంట్లు జరుగుతున్నాయన్నారు. ఎన్‌హెచ్ హైవేలో జరుగుతున్న యాక్సిండెంట్‌లను నిర్మూలించడానికి ఆళ్లగడ్డ ఏరియాలో ఎన్‌హెచ్‌హైవే ఆర్టీసి సంబంధిత అధికారులతో చర్చలు జరిపి తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపామని ఆమె తెలిపారు.

సినిమా స్టైల్‌లో.. వ్యక్తి కిడ్నాప్..!

: ఫాస్ట్‌గా పోలీసుల రియాక్ట్..

ఎమ్మిగనూరు క్రైం, జనవరి 22 ప్రభాతవార్త :

ఒక్కసారిగా సినిమా స్టైల్లో ఒక ఆటోలో ఓ కాంప్లెక్స్ లో కి దూసుకొచ్చింది.. అందులో నుంచి బిలబిలమంటూ కొంతమంది వ్యక్తులు దిగారు.. ఇంట్లో ఉన్న ఓ వ్యక్తిని పట్టుకుని ఈడ్చుకెళ్ళి వాహనంలోకి బలవంతంగా ఎక్కించారు. ఈ వ్యవహారాన్ని గమనించిన స్థానికులు, కుటుంబ సభ్యులు ఎవరో ఆటోలో వ్యక్తిని కిడ్నాప్ చేసినట్టు గుర్తించి వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్ కు సమాచారం అందించారు. అంతే ఇక పోలీసులు ఛేజింగ్ మొదలెట్టారు. చివరకు ఆ ఆటోను ఆలూరు సమీపంలో ఆ కిడ్నాపర్లను, కిడ్నాప్‌కు గురైన వ్యక్తిని అదుపులోకి తీసుకుని ఎమ్మిగనూరు పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారణ చేపట్టారు. దీంతో ఎమ్మిగనూరు పట్టణంలో పట్ట పగలే కిడ్నాప్ కలకలం రేపింది. నగదు లావా దేవీల విషయంలో తలెత్తిన వివాదం వల్లే ఉప్పర కృష్ణయ్య (ఆర్ఎంపి వైద్యుడు) అనే వ్యక్తిని కిడ్నాప్ చేసినట్లుగా గుర్తించారు. పూర్తి వివరాల్లోకి వెళితే.. ఎమ్మిగనూరు పట్టణంలో ఆర్ఎంపి గా వైద్య సేవలు అందిస్తున్న కృష్ణయ్య ఉదయం ఇంటి నుండి ద్విచక్ర వాహనంపై బయటకు వస్తున్న

ఆయన కోసం కాపు కాసిన కొంతమంది దుండగులు ఒక్కసారిగా అడ్డుపడి కృష్ణయ్య పై దాడి చేసి ఓ ఆటోలో బలవంతంగా వేసుకొని అక్కడి నుండి పరారయ్యారు. వెంటనే భార్య, పిల్లలు విషయం తెలుసుకొని 100 కు కాల్ చేసి పోలీసులకు సమాచారం అందించారు. స్పందించిన పోలీసులు టెక్నాలజీ ఉపయోగించి కృష్ణ సెల్ ఫోన్ ను ట్రేస్ అవుట్ చేయగా కర్ణాటక లోని బళ్లారికి వైపు కృష్ణ వెళుతున్నట్టు గుర్తించారు. వెంటనే ఆలూరు పోలీసులకు సమాచారం అందించడంతో ఆటోలో కిడ్నాపర్ లు కృష్ణ ను తీసుకోని వెళ్తునట్టు గుర్తించి కిడ్నాపార్లను అదుపులోకి తీసుకోని, ఎమ్మిగనూరు పోలీస్ స్టేషన్ ను తరలించారు. అయితే ఈ కిడ్నాప్ పై కృష్ణ కుటుంబం సభ్యులు మాత్రం కర్ణాటక లో ఉన్న ఓ ఆర్ఎంపి డాక్టర్ లోకేష్ ఆచారి కు డబ్బులు ఇవ్వాలని, ఆ విషయం కోర్టు లో ఉన్నా.. కొన్ని రోజులుగా డబ్బుల కోసం లోకేష్ ఆచారి వేదిస్తున్నాడని, ఈరోజు కూడా లోకేష్ అనుచరులో నా భర్త కృష్ణ ను కిడ్నాప్ చేసి హత్య చేసేందుకే కుట్ర పొందారని ఆరోపించారు. తన భర్త కు డబ్బుల లావాదేవీల్లో ప్రాణహాని ఉందని, మాకు రక్షణ కల్పించాలని పోలీసులను కుటుంబ సభ్యులు కోరారు. ఈ కిడ్నాప్ ఘటన పై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

మున్సిపల్ కార్మికుల పిఎఫ్ పై నిర్లక్ష్యం చేస్తే నిరాహార దీక్ష తప్పదు

: ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ హెచ్చరి

ఆత్మకూరు, జనవరి 22, ప్రభాతవార్త : ఆత్మకూరు మున్సిపాలిటీలో పనిచేస్తున్న దాదాపు 100 మంది కార్మికుల పిఎఫ్ డబ్బులు 201618 సంవత్సరంలో పెండింగ్లో ఉన్న డబ్బును విడుదల చేయాలని అనేకసార్లు ఆందోళనలు వినతి పత్రాలు ఇచ్చిన స్పందించడం లేదని నిర్లక్ష్యం చేస్తే మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్షకు దిగుతామని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం.రమేష్ బాబు, సిపిఐ తాలూకా కార్యదర్శి టి. ప్రతాప్ లు హెచ్చరించారు. గురువారం పట్టణంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో మున్సిపల్ యూనియన్ సమితి సమావేశం బిసన్న అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం.రమేష్ బాబు మాట్లాడుతూ ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో వందమంది కార్మికులు గత పది సంవత్సరాల క్రితం ఉద్యోగాల్లో ఉన్న కూడా పీఎఫ్ డబ్బులు జమ కాలేదని వ్యక్తి చాకిరి చేశారని ఎంప్లాయ్ షేర్ గాని అకౌంట్లో జమ చేయలేదన్నారు. ఈ సమస్య పరిష్కరించాలని రాష్ట్రస్థాయిలో జిల్లా స్థాయిలో అధికారులను కలిశామని మున్సిపల్ కమిషనర్ చైర్మన్లను కలిసిన ఫలితం లేని పరిస్థితి ఉందని ఎందుకు కార్మికులకు అన్యాయం చేయాలని చూస్తున్నారని అన్నారు. శాంతియుతంగా సమస్య పరిష్కరించాలని సమస్య వివరిస్తే స్పందించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని అధికారులు ఇలాగే వ్యవహరిస్తే వచ్చే నెలలో ఆమరణ నిరాహార దీక్షకు దిగుతామని తెలిపారు సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు ఈ విషయంపై మున్సిపల్ శాఖ మంత్రి గారిని కలిసి విన్నవిస్తామన్నారు.. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సీనియర్ నాయకులు ఆతావుల్లా, దూద్ పిరా, మున్సిపల్ యూనియన్ నాయకులు శేఖర్, రాజు, దానమయ్య, చిన్న నందయ్య, రమేష, సుశీలమ్మ, హేమంత్, మణెమ్మ, రూతమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘోర.. ప్రమాదం..!

(మొదటి పేజీ తరువాయి) : వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచార మిచ్చారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. ప్రమాదం జరిగిన వెంటనే బస్సు లో మంటలు వ్యాపించాయి. అవిపూర్తిగా బస్సులో వ్యాపించక ముందే ప్రయాణికులను రక్షించారు. దీంతో వారంతా ప్రాణాలతో బయటపడ్డారు. వారంతా బస్ నుంచి దిగిన వెంటనే బస్సు , లారీ రెండూ కూడా పూర్తిగా అగ్నికి అహుతైపోయాయి. ప్రాణాలు కాపాడుకునేందుకు బస్ నుంచి దూకిన పలువురికి స్వల్ప గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను నంద్యాల ప్రభుత్వ జనరల్ హాస్పిటల్కు తరలించారు. సంఘటన స్థలాన్ని నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షౌరాణ్, ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్ కుమార్ పరిశీలించారు. చనిపోయిన వారి మృతదేహాలను పోస్టుమార్టానికి పంపించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బస్ ప్రమాదం గురించి తెలుసుకున్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. క్షతగాత్రుల్లో కొందరు ఇదే ట్రోమాలో ఉన్నారని చెప్పారు. వారంతా పూర్తిగా కోలుకునే వరకు ప్రభుత్వం అండగా ఉంటుందని వెల్లడించారు.

పర్యావరణ పరిరక్షణలో సోలార్ కీలకం -డిఈఈ

నందికొట్కూరు,జనవరి 22,ప్రభాతవార్త: పర్యావరణ పరిరక్షణలో సోలార్ విధ్యుత్ పాత్ర చాల కీలకమని విధ్యుత్ శాఖ డిఈఈ శ్రీనువాసులు తెలిపారు. గురువారం స్తానిక కార్యాలయంలో శ్రీకృష్ణ సోలార్ నూతన సంవత్సర క్యాలెండర్ డిఈఈ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతు వినియోగదారులకు నాణ్యమైనసేవలు అంధిస్తూ సోలార్పట్ల అవగామాన కల్పిస్తున్న శ్రీకృష్ణ సోలార్ యాజమాన్యాన్ని ఆయన అభినంధించారు. శ్రీకృష్ణ సోలార్ ప్రతినిధులు మల్లికార్జునయాదవ్, నవీన్కుమార్యాదవ్ పాల్గొన్నారు.

ఆర్టీసీ సిబ్బందిపై కడప డిపిటిఓ కక్ష సాధింపులు చర్యలు మానుకోవాలి

నందికొట్కూరు,జనవరి 22,ప్రభాతవార్త: గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వ నిభంధనలు పట్టించుకోకుండా కడప డిటిపిఓ రీజినల్ లోని ఆర్టీసీ సిబ్బందిని తీవ్ర ఇబ్బందులు పెడుతు కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నాడని వెంటనే మానుకోవాలని ఏపిటిడి నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ డిపో కార్యదర్శి జి.వి.రత్నం, ప్రసిడెంట్ ఆర్.జనార్ధన్, కోశాధికారి డి.బుగ్గ నారాయణ డిమాండ్ చేశారు. గురువారం స్తానిక ఆర్టీసీ బస్టాండు వద్ద రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రిలే నిరాహార దీక్ష చేపట్టారు.ఈ సంధర్భంగా రీజినల్ కమిటీ మెంబర్ పబ్బతి సుధాకర్, చీఫ్ అడ్వైజర్ వై.డి.ఆర్.స్వామి మాట్లాడుతు కడప జోన్లో ఉన్న అన్ని డిపోలలో ఉద్యోగ భధ్రత సర్యూలర్ 1/2019 అమలు చేయాలని, డ్రైవర్, కండక్టర్ మరియు మెకానిక్లకు పదోన్నతులకు సంభంధించి న్యాయప్రక్రియ ద్వారా వెంటనే పధోన్నతులు కల్పించాలన్నారు.. జోన్ పరిధిలో ఉన్న కేటగిరీలలో ఖాళీగా అన్ని పోష్టులను భర్తీ చేయాలని, కండక్టర్ పి.లుథియమ్మ ను విధుల నుండి అక్రమంగా తొలగించిన అలిపిరి డిపో మేనేజర్ పై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని, అలాగే కండెక్టర్ కృష్ణపై కక్ష సాధింపుకు పాల్పడిన వాకాడా డిపో మేనేజర్ మరియు జిల్లా డిపిటిఓ లపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా సిబ్బందికి జీవో ఎంఎస్ 70 చైల్డ్కేర్ సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లీగల్ అడ్వైజర్ శ్రీను, కార్యదర్శి విజయుడు, డ్రైవర్లు వెంకటేవ్వర్లు, మమామ్మద్, ఇస్మాయిల్, మహిళా కండక్టర్లు పుష్పావతి, నిర్మలాదేవి పాల్గొన్నారు.

బి.ఆర్.ఆర్.నగర్లో కనీస వసతులు కల్పించాలి

నందికొట్కూరు,జనవరి 22,ప్రభాతవార్త: మున్సిపాల్టి పరిధిలోని బి.ఆర్.ఆర్. నగర్లో దాదాపు 16 సంవత్సరాలుగా కొట్టాలు వేసుకొని జీవనం సాగిస్తున్నారని ఎన్నోసార్లు అధికారులకు, పాలకులకు తెలిపిన పట్టించుకోలేదని కావున వెంటనే కాలనీలో కనీసవసతులు కల్పించాలని కోరుతు సి.పి.ఎం.పార్టీ జిల్లాకార్యవర్గ సభ్యులు ఎం.నాగేశ్వర్ రావు, కౌన్సిలర్ చాంద్బాష, బ్రహ్మయ్య స్తానికులతో కలిసి మున్సిపల్ కమీషనర్ జి,వెంకట్రామిరెడ్డి కి వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతు కర్నూలు రోడ్డులో ఉన్న బి.ఆర్.ఆర్.నగర్ 2009 నుండి దాదాపు 300 కుటుంబాలు ఎస్సీ,ఎస్టీ, బీసీలు కాలనీలో రోడ్లు, డ్రైనేజీలు, విధ్యుత్ లేక పోయిన ఏళ్ళ తరబడి ఎదురు చూస్తు జీవిస్తున్నారని, రాత్రుల యందు విషపురుగుల సంచారం, వర్షం వస్తే నీరు నిలువతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కావున వెంటనే కనీస వసతులు ఏర్పాటు చేయాలని లేన పక్షంలో స్తానికులతో కలిసి ఆంధోళన కార్యక్రమాలు చేపడుతామని వారు తెలిపారు. దీంతో స్పందించిన కమీషనర్ త్వరలో కాలనీలో పర్యటించి సమస్యలు పరిష్కారించేందుకు చర్యయలు తీసుకుంటామని తెలిపారు. కాలనీవాసులు పాల్గొన్నారు.

జాబ్ మేళా యువతకు సువర్ణావకాశం

నందికొట్కూరు,జనవరి 22, ప్రభాతవార్త: ఈ నెల 24న ఉదయం 9 గంటలకు స్తానిక బసిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాలలో జరిగే మెగా జాబ్ మేళా నిరుద్యోగ యువతకు సువర్ణావకాశమని దీనిని సద్వినియోగం చేసుకోవాలని రాయలసీమ యూనివర్శీటి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి.వెంకట బసవరావు తెలిపారు. గురువారం బసిచెడ్డి డిగ్రీ కళాశాలలో జాబ్మేళా ఏర్పాట్లను పరిశీలించి కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వివిధ ప్రముఖ 20 కంపెనీల ప్రతినిధులు హాజరవుతారని దాదాపు 1800లు పైగా ఉద్యోగాల అవకాశాలు ఉంటాయని కావున నిరుద్యోగ యువత భారీ సంఖ్యలో హాజరై తమ కేరీరును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని ఆయన తెలిపారు. రాయలసీమ యూనివర్శీటి కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎస్.వెంకటేశ్వర్లు, కళాశాల డైరెక్టర్ ఎస్.రమేష్రెడ్డి, ప్రిన్సిపాల్ జి.ఎం.మన్సూర్ అహ్మద్, కో-ఆర్డినేటర్లు కృష్ణచైతన్య, రమణ, కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ శ్రీనువాసులు పాల్గొన్నారు.

నేడు వైకాపా నియోజకవర్గ స్థాయి సమావేశం

తుగ్గలి, జనవరి 22, ప్రభాతవార్త: ఈ నెల 23న పత్తికొండ పట్టణంలోని గోపల్ ప్లాజా నందు ఉదయం 10 గంటలకు వైయస్సార్సీపి నియోజకవర్గం విస్తృతస్థాయి సమావేశం మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపాధ్యాక్షుడు జిట్టా నగేష్ యాదవ్ తెలిపారు. వైసిపి జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్రెడ్డి, కర్నూలు పార్లమెంట్ ఇన్చార్జ్ బుట్ట రేణుక, కర్నూలు మేయర్ బి.వై.రామయ్య, ముఖ్య అతిథులుగా హాజరు అవుతారని ఆయన తెలిపారు. కవున నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

ఏకీకృత కుటుంబ సర్వే వేగవంతం చేయండి

హాలహర్వి, జనవరి 22, ప్రభాతవార్త: ఏకీకృత కుటుంబ సర్వే వేగవంతం చేయాలని ఎంపీడీఓ వరలక్ష్మీ సచివాలయ ఉద్యోగులను ఆదేశించారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆమె మాట్లాడారు. మండలంలో సర్వేలు చేయడంలో సచివాలయ ఉద్యోగులు నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. ఏకీకృత కుటుంబ సర్వే పభ్రుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని ఆమె తెలిపారు. ఏకీకృత కుటుంబ సర్వే వల్ల గ్రామాల్లో సచివాలయ ఉద్యోగులు ఇంటింటికి తిరిగి కుటుంబ సభ్యుల వివరాలను యాప్లో నమోదు చేయాలని ఆదేశించారు. ఏకీకృత కుటుంబ సర్వే వల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన లబ్దిదారులకు అందుతాయని తెలిపారు. ఏకీకృత కుటుంబ సర్వే చేయడంలో సచివాలయ ఉద్యోగులు నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు నరసింహా, రామకృష్ణ, ఓంప్రకాష్ పాల్గొన్నారు.

ఈనారి మహిళలకు శిక్షణ

ఆస్పరి, జనవరి 22, ప్రభాతవార్త: మండల కేంద్రమైన తుగ్గలిలోలని జ్యోతి మండలి సైఖ్య ఈనారి మహిళలకు శిక్షణా కార్యాక్రమన్ని నిర్వహించడం జరిగిందని ఏపిఎం రాధాకృష్ణ తెలిపారు. ఈనారి మహిళలను ఉద్దేశించి ఏపిఎం రాధాకృష్ణ మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ మహిళలను డిజిటల్ ప్రపంచంలో ముందుకు తీసుకు వెళ్ళేందుకు డ్వాక్రా సంఘాల్లోని మహిళలకు సాంకేతిక జ్ఞానం అంధించడంతో పటు అదనపు ఆదాయ మార్గాలు సృష్టించడమే ఈనారి కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. రోజువారి జీవితంలో డిజిటల్ సేవలు అందరికి అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో ఈ పథథకం మహిళలను ఆధునికతతో అపుసంధానం చెందుతుందన్నారు, ప్రభుత్వ సేవలు రుణాల చెల్లింపులు పథకాల దరఖాస్తులు అన్ని ఆన్లైన్కి మారతున్నాయి. గ్రామాల్లోని మహిళలు ఈ మార్పును అర్థం చేసుకొని అర్థం చేసుకోవలంటే కనీస సాంకేతిక అవగాహాన అవసరం. అందుకే ప్రభుత్వం ఈనారి అనే వినూత్న ఆలోచనను పరిచయం చేస్తోందని ఇది మమిళలను డిజటల్ నాయకులుగా మార్చతుందని అన్నారు. సీసీలు. ఈనారి మహిళలు పాల్గొన్నారు.

భూసార పరీక్షలు చేయించుకోవాలి

పత్తికొండ, జనవరి 22, ప్రభాతవార్త : రైతులు తప్పని సరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలని జిల్లా వనరుల కేంద్రం కర్నూలు వ్యవసాయ శాఖ అధికారి రంగారెడ్డి తెలిపారు. గురువారం పత్తికొండ రైతు సేవా కేంద్రం-2,గుండూతాండా, పెండ్లి మాంతండ, మర్రి మాను తాండాలోని ఎస్టీ రైతులకు మరియు దూదేకొండ గ్రామ రైతులకు భూసార పరీక్షలపై రసాయనిక ఎరువులు వాడకంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఏవో వెంకట్రాముడు మాట్లాడుతు భూసార పరీక్షల వలన సాగు చేస్తున్న పంటల ప్రకారంగా తగిన మోతాదులో ఎరువులు వాడకంపై మరియు మట్టి నమూనా పరీక్ష చేయించుకోవడం వలన పంట పొలంలోని మట్టి నమూనా పరీక్ష ఆధారంగా తగిన మోతాదుల ప్రకారంగా ఎరువులను వాడుకోవచ్చునని, దీంతో ఎరువుల ఖర్చులు కూడా తగ్గుతాయని ఆయన తెలిపారు. రబీ పంట కాలానికి సాగు చేసిన పంటలను రైతులు తప్పని సరిగా పంట నమోదు చేసుకోవాలని సూచించారు. దేవనకొండ సర్పంచ్ రెహ్మాన్బాష, ఎంపిటిసి ఈరన్న, రైతు సేవా కేంద్ర సిబ్బంది శివలింగరాణి, ప్రఖ్యాతి, మానస, రాజేశ్వరీ, సీఈవో రామూర్తి పాల్గొన్నారు.

ఇంటింటికి ఉపాధి హామీ పోస్టర్లు విడుదల

పత్తికొండ, జనవరి 22, ప్రభాతవార్త : ఉపాధి హామీ పని ప్రతి ఒక్కరి హక్కు దాన్ని కాపాడుకుందాం అని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్రెడ్డి, రంగారెడ్డి తెలిపారు.గురువారం పట్టణం లోని కుమ్మరి వీధిలోని ఈశ్వర్రెడ్డి భవనంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి నరసన్న అధ్యక్షతన పోష్టర్లను విడుదల చేశారు. వారు మాట్లాడుతు ఉపాధి పనికి కొత్త చట్టంతో రాష్ట్ర ప్రభుత్వానికి భారం, కార్పోరేట్ శక్తులకు లాభం అని ఇంటింటికి ఉపాధి పని సిపిఎం పార్టీ సంకల్పం అని వారు తెలిపారు.2005 కంటే ముందు గ్రామీణ ప్రాంతాల్లో లక్షలాధి మంది వలసలు వెళుతున్న సంధర్భంగా అనేక ఉద్యమాల కారణంగా వచ్చిన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని జి.రాంజీ పరుగా మార్చి పథకాన్ని ఎత్తివేసే దిశగా కేంద్ర ప్రభుత్వం ఆలోచన అని వారు తెలిపారు. గ్రామీణా ప్రాఆంతాల్లో ఉన్న ప్రతి ఒక్క ఉపాధీ హామీ కూలీలు మేటీలు తప్పని సరిగా ఉద్యమ కార్యాచరణలో భాగస్తులు కావాలని వారు పిలుపు నిచ్చారు. పార్టీ నాయకులు సిద్దయ్య గౌడ్, రాజల, కాశన్న, రాముడు పాల్గొన్నారు.

అగ్రికల్చర్ అధికారిపై చర్యలు తీసుకోవాలి

ఆస్పరి, జనవరి 22, ప్రభాతవార్త : ఉల్లి పంట పరిహారం మంజూరులో అక్రమాలకు పాల్పడిన ఆస్పరి సచివాలయం-2లో విధులు నిర్వహిస్తున్న విలేజ్ అగ్రికల్చర్ అధికారి షానవాజ్పై చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి బాలకృష్ణ, రైతు సంఘం మండల కార్యదర్శి రంగస్వామి డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్ రామేశ్వర్రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతు ఖరీఫ్ సీజన్లో ఉల్లి సాగు చచేసిన ప్రతి రైతు పొలానికి వెళ్ళి ఈ క్రాప్ చేయాల్సిన అధికారి ఒక్క పొలానికి వెళ్ళి ఉల్లి సాగు చేయని రైతులు ఉల్లి సాగుచేసినట్లు జాబితాలో పేర్లను చేర్చారని వారు ఆరోపించారు. డిసెంబరు 9న ఓ పత్రికలో వచ్చిన కథనానికి సంభంధిత అధికారులు స్పంధించి ఆలూరు హార్టికల్చర్ అధికారి ఇంద్రాణి ఈ క్రాప్ చేసిన పొలాలలకు వెళ్ళి పరిశీలించి గ్రామస్తులను కూడా విచాఆరించడం జరిగిందన్నారు. ఈ విచారణలో విలేజ్ అగ్రికల్చర్ అధికారి అక్రమాలకు పాల్పడినట్లు తెలిసినప్పటికి అధికారులు చర్యలు తీసుకోక పోవడడం ఏమిటని వారు అధికారులను ప్రశ్నించారు. తక్షణమే ఆ ఆధికారిపై చర్యలు తీసుకోకపోతే సిపిఎ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆంధోళనలు చేపడుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రవి, మహానంది, మల్లికార్జున పాల్గొన్నారు.

మంచి ఆలోచనలతో అద్భుతాలు సృష్టించాలి

హాలహర్వి, జనవరి 22, ప్రభాతవార్త; విద్యార్థులు మంచి ఆలోచనలతో పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి అద్భుతాలను సృష్టించాలని ఎంపీడీఓ వరలక్ష్మీ అన్నారు. గురువారం మండల కేంద్రమైన హాలహర్వి కస్తూర్బా పాంశాలను ఆమె పరిశశలించారు. పాఠశాలలో విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి, ఇంటర్ విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. విద్యాబోధనపై ఉపాధ్యాయులు నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులకు అర్థమయ్యేలా పాఠాలను బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పదో తరగతి, ఇంటర్ పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్త్ సాధించాలని కోరారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే మంచిమార్కులతో ఉత్తీర్ణులు అవుతారని సూచించారు. విద్యార్థులకు ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. పాఠశాల ఎస్ఓ పద్మావతి, సీనియర్ అసిస్టెంట్ ఉమా మహేశ్వరమ్మ, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసఉలలు, నరసింహా, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఆదోని జిల్లా సాధనకై ఐక్యంగా ఉద్యమిద్దాం..

ఆదోనిలీగల్, జనవరి 22, ప్రభాతవార్త; ఆదోని జిల్లా సాధనకై ఐక్యంగా ఉద్యమించాలని ఆదోని జిల్లా సాధన జేఏసీ నాయకులు రఘురామయ్య, కుంకనూరు వీరేష్, దస్తగిరినాయుడు, ఏఏఎస్ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పిలుపునిచ్చారు. జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో చేప్టిన రిలే నిరాహార దీక్షలు గురువారానికి 68వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షల్లో ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (ఏఏఎస్) ఎన్ఎస్ఎస్ వలంటీర్లు రాఘవేంద్ర, రాజకుమార్, ఉదయ్, మహేష్, అశోక్, సోమశేఖర్, నారాయణ, మహాలింగ కూర్చున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక కీలకమైన పట్టణంగా చారిత్రక, ఆర్థిక, సామాజిక ప్రాధాన్యత కలిగిన ఆదోనిని ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలన్నారు. పట్టణంలో వేలాది పరిశ్రమలు, వ్యవసాయం, వాణిజ్యం, రవాణా రంగాల్లో ఆదోని ముఖ్య కేంద్రంగా ఉందన్నారు. చుట్టుపక్కల ఉన్న మండలాల ప్రజలు అనేక ప్రభుత్వ సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. జిల్లా కేంద్రం దూరంగా ఉండడంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆదోనిని ప్రత్యేక జిల్లాగా ఏర్పడితే ప్రజలకు పరిపాలనా సేవలు సులభంగా అందుతాయన్నారు. ప్రతిఒక్కరూ ఆదోని జిల్లా సాధనకు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం దిగొచ్చి ఆదోనిని జిల్లా చేసేంతవరకు పోరాటం ఆపబోమని తెగేసి చెప్పారు.

మైపర్ ఫార్మసీ కళాశాలలో పురమిత్ర యాప్పై అవగాహన

కర్నూలు విద్య, జనవరి 22, ప్రభాతవార్తః కర్నూలు నగరంలోని ఏక్యాంపు నందు మైపర్ ఫార్మసీ కళాశాల యందు గురువారం పురమిత్ర యాప్పై విద్యార్థులకు అధ్యాపకులకు యాప్ను డౌడ్లోడ్ చేయించి దీని ద్వారా 119 మున్సిపల్ సేవలను ప్రజలకు అందించడం జరుగుతుందని వీటిని ఉపయోగించుకొని వారి సమస్యలు, వివిధ రకాల సర్టిఫికెట్లు, మున్సిపల్ సేవలకు సంబంధించిన పన్నులు చెల్లించడం కోసం అవగాహన కల్పించడం జరిగింది. ఈకార్యక్రమంలో మున్సిపల్శానిటరీ ఇన్స్పెక్టర్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.రాజ్కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డా.కాసర్ల సురేష్ మరియు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఈనెల 30న పాడైపోయిన ఐరన్ మరియు ఇతర వస్తువుల వేలం

నంద్యాల, జనవరి 22, ప్రభాతవార్త ప్రతినిధిః నంద్యాల ఆర్మ్డ్ రిజర్వు హెడ్క్వార్టర్స్లో జిల్లా ఎస్పీ అదేశాల మేరకు ఈనెల 30న ఉదయం 10 గంటలకు పాడైపోయిన ఐరన్ మరియు ఇతర వస్తువులు వేలం నిర్వహించనున్నారు. ఈవేలాన్ని అదనపు ఎస్పీ ఎన్ యుగంధర్బాబు ఆద్వర్యంలో నిర్వహించనున్నారు. వేలం పాటలో పాల్గొనేవారు అధార్కార్డు జిరాక్స్ కాఫీతో పాటు రూ.500లు ధరావత్తు సొమ్ము చెల్లించాలి (ఈదరావత్తు సొమ్ము తిరిగి చెల్లించబడదు) వేలంలో సరుకు దక్కించుకున్న వారు అక్కడికక్కడే నగదు చెల్లించాల్సి ఉంటుంది. అదేవిధంగా జిఎస్టీ 18 శాతం అదనంగా వర్తిస్తుందన్నారు. మరిన్ని వివరాలకు రిజర్వు ఇన్స్పెక్టర్ ఏజీ మంజునాథ్ సెల్ నం.9966966807ను సంప్రదించగలరు.

ఓటు ద్వారా దేశాభివృద్ధిలో తమపాత్రపై అవగాహన

కర్నూలు మున్సిపల్, జనవరి 22, ప్రభాతవార్తః 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని కర్నూలు నియోజకవర్గం విద్యార్థుల్లో ఓటు హక్కు ప్రాముఖ్యత, ప్రజాస్వామ్య బాధ్యతలు, ఓటు హక్కు ద్వారా దేశాభివృద్ధిలో తమ పాత్ర గురించి విద్యార్థుల్లో అవగాహన కల్పించారు. జనవరి 25, 2026 ఎన్నికల సంఘం అదేశాల మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కర్నూలు అసెంబ్లీ పరిధిలోని వివిధ కళాశాలల్లో ఎస్సే రచన మరియు ఎలోక్యూషన్ పోటీలు విజయవంతంగా నిర్వహించపడ్డాయి. కార్యక్రమాలు కెవిఆర్ కళాశాల, టౌన్ జూనియర్ కళాశాల, ఉస్మానియా కళాశాల, గవర్నమెంటు మైనార్టీ కళాశాలల్లో నిర్వహించబడ్డాయి. ఈకార్యక్రమాల ద్వారా యవతలో ఓటరు చైతన్యంపెంచడం, సమాచారపూరితమైన నైతిక ఓటింగ్ను ప్రొత్సహించడం, లక్ష్యంగా పెట్టుకోబండి. ఈఏడాది జాతీయ థీమ్ మై ఓటు ఐయామ్ ఇండియాతో సమన్వయంగా జరిగిన ఈకార్యక్రమాలు విజయవంతమయ్యాయి. ఎన్నికల నమోదు అధికారి, కళాశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు సహకారంతో నిర్వహించడ్డాయి.

ఆలమూరు చేరిన అహోబిలేషుడు

రుద్రవరం, జనవరి 22, ప్రభాతవార్తః మండలంలోని ఆలమూరు గ్రామానికి గురువారం అహోబిలేషుని పల్లకీ చేరుకుంది. అహోబిలం జ్వాలా ప్రహ్లాదవరద లక్ష్మీనరసింహాస్వామి పార్వేట ఉత్సవాల్లో భాగంగా ఆళ్లగడ్డ మండలం యాదవాడ గ్రామం నుండి ఉత్సవ పల్లకీ ఆలమూరు గ్రామ సమీపంలోకి రాగానే గ్రామస్థులు సాంప్రదాయ ప్రకారం మంగళవాయిద్యాలతో గ్రామంలోకి ఆహ్వానించారు. ముస్తాబైన అయా తెలపులపై కొలువైన జ్వాలా నరసింహాస్వామి, ప్రహ్లాదవరదస్వాములను భక్తిశ్రద్దలతో ప్రజలు పూజలు నిర్వహించారు. పార్వేట పల్లకీ గ్రామంలోకి రావడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈపార్వే ఉత్సవాల్లో గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరకుండా ఎస్ఐ జయప్ప పోలీస్ బందోస్తు నిర్వహించారు.

పరిష్కారం చేయబడినా కలహాలతో కాపురాలు కూల్చుకోవద్దు

కర్నూలు విద్య, జనవరి 22, ప్రభాతవార్తః నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ద్వారా పరిష్కారం చేయబడినా కలహాలతో కాపురాలను కూల్చుకోవద్దుని అవగాహన సదస్సులో పేర్కొన్నారు. నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆద్వర్యంలో కర్నూలు ప్రాంతీయ కార్యాలయం నందు 6సంవత్సరాల నుండి కుటుంబ కలహాలతో విడిపోయిన కుటుంబాలతో అవగాహన సదస్సు ఏర్పాటుచేశారు. వివరాల్లోకి వెళ్లితే అనంతపురం జిల్లాకు చెందిన సుధీర్ ఆర్మీ అఫీసర్గా పూనాలో పనిచేస్తున్నారు. కర్నూలు జిల్లా ప్యాపిలికి చెందిన సోమశేఖర్ కుమార్తె దివ్యతో ఆరు సంవత్సరాల క్రితం వివాహం జరిగి విడిప

హలో యువత.. చలో విజయవాడ - నిరుద్యోగ రణభేరి

కర్నూలు, జనవరి 22, ప్రభాతవార్త ప్రతినిధి : జనవరి 30న నిర్వహించనున్న "చలో విజయవాడ - నిరుద్యోగ రణభేరి" కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీరాములు, శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఈరోజు ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో సి ఆర్ భవన్ లో నిరుద్యోగ రణభేరి కి సంబంధించి గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీరాములు, శ్రీనివాసులు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో లక్షలాది నిరుద్యోగ యువత తీవ్ర నిరాశ, అసంతృప్తిలో కూరుకుపోయిందని పేర్కొంటూ ఎన్నికల ముందు అప్పటి ప్రభుత్వాన్ని విమర్శించి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం జనవరి నెలలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తాం జాబ్ గ్యారంటీ బాబు సూరిటీ అని హామీ ఇచ్చి అధికారం చేపట్టిన తర్వాత ఆ హామీని పూర్తిగా విస్మరించిన చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని "కూటమి ప్రభుత్వం యువత భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని తీవ్రంగా విమర్శించారు. ఇప్పటివరకు జాబ్ క్యాలెండర్ ప్రకటించకపోవడం, నిరుద్యోగ భృతి అమలు చేయకపోవడం, నోటిఫికేషన్ల విడుదలలో నిర్లక్ష్యం వహించడం వల్ల లక్షలాది మంది యువత ఏళ్ల తరబడి ఎదురుచూపుల్లోనే మగ్గి పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పరిస్థితులకు నిరసనగా నిరుద్యోగ యువత హక్కుల సాధన కోసం జనవరి 30న విజయవాడలో "నిరుద్యోగ రణభేరి - చలో విజయవాడ" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఏఐవైఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు, బిషన్న లు మాట్లాడుతూ తక్షణమే జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని, ఎన్నికల హామీ మేరకు నిరుద్యోగ భృతి అమలు చేయాలిని, ప్రభుత్వ శాఖలలో ఖాళీ పోస్టులకు నోటిఫికేషన్లు విడుదల చేసి భర్తీ చేయాలి, ఔట్‌సోర్సింగ్-కాంట్రాక్ట్ విధానాలను రద్దు చేసి శాశ్వత ఉద్యోగాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చలో విజయవాడ కార్యక్రమానికి కర్నూలు జిల్లా నుండి అధిక సంఖ్యలో నిరుద్యోగులు, యువతి యువకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు కొలువులోకై కొట్లాడుదాం - రండి!" అని నినాదం చేస్తూ జనవరి 30న విజయవాడకు కర్నూలు నగరం నుండి భారీగా తరలిరావాలని కోరారు. ఏఐవైఎఫ్ నగర నాయకులు చంటి, అ ఖిల్, శివ, అశోక్ తదితరులు పాల్గొన్నారు

నాలుగో వార్డులో తాగునీటి పైపు లైన్ పనులు..

పెద్దకడబూరు, జనవరి 22, ప్రభాతవార్త : మండల కేంద్రమైన పెద్దకడబూరు లో ఎస్సీ కాలనీ నందు మారెమ్మ గుడి వెనుక వున్న నాలుగో వార్డులో కొత్త పైప్ లైన్ పనులు చేపట్టడం జరుగుతుందని తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నామని గ్రామ సర్పంచ్ రామాంజనేయులు గురువారం విలేకరులు తెలిపారు. ఆయన మాట్లాడుతూ చాలా కాలంగా నాలగవ వార్డు ప్రజలు నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని సరైన పైప్ లైన్ వ్యవస్థ లేకపోవడం వల్ల ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడే వారిని వార్డు ప్రజలు విజ్ఞప్తి మేరకు 15 ఫైనాన్స్ నిధుల ద్వారా కొత్త పైప్ లైన్ వేయించి వార్డు ప్రజలకు తాగునీరు అందిస్తున్నామన్నారు నాలగవ వార్డు ప్రజలకు తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు

సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తా..

దేవనకొండ, జనవరి 22, ప్రభాతవార్త; పల్లెదొడ్డి గ్రామానికి చెందిన ఈడిగ రాజశేఖర్ దేవనకొండ సొసైటీ చైర్మన్‌గా గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. దేవనకొండలోని టీడీపీ కార్యాలయం నుంచి సొసైటీ వరకు భారీగా తెలుగు తమ్ముళ్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ ప్రమాణ స్వీకరానికి టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. సింగిల్ విండో చైర్మన్ రాజశేఖర్ మాట్లాడుతూ రైతుల ఆర్థికాభివృద్ధి కోసం తనవంతుగా కృషి చేస్తానని తెలిపారు. సొసైటీ అభివృద్ధికి చర్యలు తీసుకుంటానని తెలిపారు. రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలందిస్తానని చెప్పారు.

రైతులు భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడాలి

పత్తికొండ రూరల్, జనవరి 22, ప్రభాతవార్త : రైతులు పంట పొలాల్లో భూసార పరీక్షలు కచ్చితంగా చేయించుకోవాలని, తద్వారా మట్టి నమూనా పరీక్ష ఆధారంగా తగిన మోతాదులో ఎరువులను పంట పొలానికి వాడుకోవచ్చని జిల్లా వనరుల కేంద్రం కర్నూలు, వ్యవసాయ అధికారి రంగారెడ్డి రైతులతో అన్నారు. గురువారం పత్తికొండలోని రైతు సేవ కేంద్రం 2 నందు మండల పరిధిలోని పెండ్లిమాన్ తాండ, మర్రిమాన్ తాండ,దూదెకొండ గ్రామ రైతులకు భూసార పరీక్షలు, రసాయన ఎరువుల వాడకం, పురుగుల మందులు వాడకంపై మండల వ్యవసాయ అధికారి వెంకట్రాముడు ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. వారు మాట్లాడుతూ రసాయనిక ఎరువులు అత్యధిక మోతాదులో వాడడం వల్ల భూమి సమతుల్యత దెబ్బతింటుందని అన్నారు. రైతులకు భూసార పరీక్షలు చేసుకోవడం వల్ల ఎంత మోతాదులో, పురుగుల మందులు, ఎరువులు వాడాలో తెలుసు కోవచ్చునని అవగాహన కల్పించారు. రబీ సీజన్లో సాగు చేసిన పంటల వివరాలను రైతులు తప్పకుండా పంట నమోదు చేయించుకోవాలన్నారు. దూదేకొండ సర్పంచ్ రెహమాన్ భాష, ఎంపీటీసీ ఈరన్న, దూదేకొండ గ్రామ రైతు సేవ కేంద్రం సిబ్బంది ప్రఖ్యాతి, మానస రాజేశ్వరి సేవాలాల్ చైర్మన్ కృష్ణ నాయక్, సీఈవో రామ్మూర్తి పాల్గొన్నారు.

2029 ఎన్నికల్లో ఆలూరు గడ్డపై వైకాపా జెడా ఎగురవేయడం తథ్యం

- వైకాపా మండల కన్వీనర్ షఫీవుల్లా

హొళగుంద, జనవరి 22, ప్రభాతవార్త; రాబోయే 2029 ఎన్నికల్లో ఆలూరు గడ్డపై వైఎస్సార్సీపీ జెండా ఎగురవేయడం తథ్యమని హొళగుంద మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ షఫీవుల్లా అన్నారు. ఈ సందర్భంగా గురువారం హొళగుందలోని ఎల్ఎల్‌సీ గెస్ట్ హౌస్ ఆవరణలో వైకాపా నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి ఆదేశాల మేరకు సుళువాయి గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకుడు బోయ కన్నయ్యను కో కన్వీనర్‌గా ఎన్నిక చేసినట్లు వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.కె.గిరి, మండల కన్వీనర్ షఫీవుల్లా తెలిపారు. నూతనంగా కో కన్వీనర్‌గా ఎన్నికైన కన్నయ్యకు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బావ కోగిలతోట శేషప్ప, ఎంపీపీ నూర్జహాన్ తనయుడు ఈషా, వైస్ ఎంపీపీ గాదెమ్మ భర్త సింధువాళం హనుమప్ప, సుళువాయి సర్పంచ్ మౌలాలి, ఎంపీటీసీ మల్లయ్య, నాయకులు సింధువాళం కృష్ణయ్య, నాగరకన్వి వెంకటేష్, రహంతుల్లా, పల్లి ఈరన్నలు శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ వైఎస్సార్సీపీలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు పదవులు వస్తాయన్నారు. వైఎస్సార్సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి నాయకత్వంలో హొళగుంద మండలంలోని అన్ని గ్రామాల్లో వైకాపా బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తామన్నారు.

ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఉద్యోగుల స్పోర్ట్స్

కర్నూలు హాస్పిటల్, జనవరి 22, ప్రభాతవార్త; మూడు రోజులపాటు నిర్వహించే ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఉద్యోగుల స్పోర్ట్స్ మీట్ నుకర్నూలులోని స్పోర్ట్స్ అథారిటీ అవుట్ డోర్ స్టేడియం నందు శ్రీమతి పి శ్రీదేవి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ఎక్సైజ్ ఘనంగా ప్రారంభించారు. అసిస్టెంట్ కమిషనర్ శ్రీ హనుమంతరావు మరియు కర్నూలు డిపిఈఓ శ్రీ సుధీర్ బాబు సమక్షంలో జాతీయ జెండా రంగుల బెలూన్ల ను గాలిలోకి ఎగురవేయడం ద్వారా ఎక్సైజ్ ఉద్యోగుల హర్షధ్వానాల మధ్య లాంచనంగా ప్రారంభించారు. మహిళలు మరియు పురుషుల కు వేరువేరుగా వంద మీటర్ల పరుగు పందెం పోటీలను పచ్చ జెండా ఊపి ఊపి ప్రారంభించారు. . అనంతరం షాట్ పుట్ మరియు మహిళలకు ఎన్ని కైట్ పోటీలు నిర్వహించారు తదుపరి వివిధ జట్లకు సీఐలు క్యాప్టెన్లుగా వ్యవహరిం చి మూడు క్రికెట్ మ్యాచ్లు నిర్వహించడం జరిగింది. అసిస్టెంట్ కమిషనర్ ఆర్ హనుమంతరావు. జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఎం సుధీర్ బాబు ఏఈఎస్ లు రాజశేఖర్ గౌడ్ రామకృష్ణారెడ్డి మరియు ఉమ్మడి జిల్లాల సిఐలు ఎస్ఐలు మరియు క్షేత్రసిబ్బంది మినిస్టీరియల్ సిబ్బంది అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు.

సమ్మెకు సిద్ధం న్యాయమైన కోరికలు తీర్చాలి

డోన్ రూరల్, జనవరి 22, ప్రభాతవార్త : రాష్ట్రంలో ఏ జిల్లాలోని విధంగా కడప డి పి టి ఓ గారు సిబ్బందిపై కక్ష సాధింపు చర్యల పై కొన్ని వాస్తవాలను పరి శీలించాలని నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు డిపో కార్యదర్శి బాల మద్దయ్య డిమాండ్ చేశారు గురువారం డోన్ ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఎన్ఎంయు ఆధ్వర్యంలో నిరాహార్ దీక్షలు చేపట్టారువారు మాట్లాడుతూ సంస్థకు ప్రభుత్వా నికి చెడ్డ పేరు తెచ్చే అధికారులపై చర్యలు తీసుకోవాలని అదేవిధంగా కార్మికులకు న్యాయమైన కోరికలు నెరవేర్చాలని కోరారు ప్రభుత్వ జిఓ లను మరియు సంస్థ నిబంధనలు అమలు చేయని కడప డిపిటిఓ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు దాదాపు 61 రోజులుగా కార్మికులు నిరాహార దీక్షలు చేస్తుంటే అధికారులకు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వివరిస్తున్నారని ధ్వజ మెత్తారు యాక్సిడెంట్ పేరట బద్వేల్ డిపో డ్రైవర్ని సస్పెన్షన్ తోపాటు రిమూవల్ చేయుటపై వాస్తవ విషయాలు కేంద్ర కార్యాలయం అమలు చేయమని చెప్పినా కూడా ఉద్యోగస్తులకు అన్యాయం చేస్తున్నారని వాపోయారు ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఆర్టీసీ కార్మికుల న్యాయమైన కోరికలను స్పందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు అదేవిధంగా ప్రభుత్వ జీవోలను సంస్థ సర్క్యులర్లు అమలు చేసే వరకు పోరాడుతామన్నారు ఆర్టీసీ కార్మికుల కోసం పోరాటాలు చేయడానికైనా సిద్ధంగా నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు సిద్ధంగా ఉంటారని పిలుపునిచ్చారు దీక్ష చేపట్టిన వారిలో కె.వి రామయ్య మస్తాన్ బి నాగార్జున మద్దిలేటి శ్రీనివాసులు చేపట్టారు అందుకు మద్దతుగా జిల్లా చైర్మన్ కే సుదర్శన్ డివిఆర్ రెడ్డి విశ్వనాథ్ మాధవ స్వామి మల్లికార్జున శ్రీరాములు దేవేంద్ర పెద్దరాజులు ఉస్మాన్ సోమేశ్వరయ్య శ్రీనివాసులు పాల్గొన్నారు

క్రీడలు మానసికోల్లాసాన్నిస్తాయి

ఆదోనిలీగల్, జనవరి 22, ప్రభాతవార్త; క్రీడలు మానసికోల్లాసాన్నిస్తాయని ఆర్ట్స్ కళాశాల చైర్మన్ విట్టా సతీష్, కరస్పాండెంట్ దైవాధీనంరెడ్డి పేర్కొన్నారు. గత రెండు రోజులుగా ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరుగుతున్న రాయల సీమ యూనివర్సిటీ అంతర్ కళాశలల క్రికెట్ పోటీల్లో విజేతగా కర్నూలు శంకరాస్ డిగ్రీ కళాశాల, రన్నరప్‌గా కర్నూలు సాయి కృష్ణ డిగ్రీ కళాశాల జట్లు నిలిచాయి. గెలుపొందిన విజేతలకు ఆర్ట్స్ కళాశాల చైర్మన్ విట్టా సతీష్, కరస్పాండెంట్ దైవాధీనంరెడ్డి బహుమతులను అందజేశారు. వారు మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపు, ఓటము లను సమానంగా తీసుకోవాలన్నారు. ఓటమి విజయానికి తొలి మెట్టు అని, బాగా సాధన చేసి క్రీడల్లో రాణించాలని పిలుపునిచ్చారు. కళాశాల కమిటీమెంబర్ సనత్‌కుమార్, ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, పీడీ డా.కంబిరెడ్డి, సెలక్షన్ మెంబర్స్ డా.కళ్యాణ్‌కుమార్, డా.మూర్తి, ఆయా కళాశాలల పీడీలు పాల్గొన్నారు.

యువత వినోద్ ను ఆదర్శంగా తీసుకోవాలి

ఆదోని, జనవరి 22, ప్రభాతవార్త : ఆదోనిలోని యువతి, యువకులు వినోద్ ను ఆదర్శంగా తీసుకోవాలనీ ఎమ్మెల్యే డా పార్థసారథి కోరారు. గురువారం ఆదోని పట్టణంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన నిరుపేద టైలర్ కుటుంబానికి చెందిన సత్యనారాయణ , రాజేశ్వరి దంపతుల కుమారుడైన వినోద్ కుమార్ ఐబీపీఎస్ 2025 ఫలితాల్లో అసిస్టెంట్ మేనేజర్ గా ఎంపికయిన వినోద్ ఇంటికి ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి వెళ్లి వినోద్ ను అభినందించారు. వారి తల్లితండ్రిలు విద్యార్థి కి చేసిన సపోర్ట్ ను కొనియాడారు. అదే విధంగా ప్రతి చదువు పూర్తి చేసుకున్న యువతి, యువకులు వినోద్ ను ఆదర్శంగా తీసుకోవాలి తెలిపారు. 22 సం.రాలకే ఉద్యగము సాధించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పద్మశాలి కుల సంఘం పెద్దలు నరసింహులు, లక్ష్మన్న, వీరసేన, జక్కా వీరేష్, మల్లికార్జున పాల్గొన్నారు

అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రతిష్టాపన

ఆదోని క్రైమ్, జనవరి 22, ప్రభాతవార్త; అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రతిష్టాపన జరిగిన శుభ సందర్భాన్ని పురస్కరించుకుని ఆదోని పట్టణంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. గౌలిపేట్ వడ్డగేరి పాఠశాల సమీపంలో వెలసిన శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో గురువారం నాడు విశేష పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయాన్నే స్వామివారికి శాస్త్రోక్తంగా అభిషేకాలు, అర్చనలు జరిపారు. జై శ్రీరామ్ నినాదాల మధ్య భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం మధ్యాహ్నం భక్తులందరికీ భారీగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. శ్రీ అభయ ఆంజనేయ స్వామి గౌలిపేట్ యూత్ సభ్యులైన అరికేరి ఈరన్న, శివరాజు, బ్రహ్మేంద్ర, పవన్, శివ, మణికంఠ, హిందూ చిన్న, విశ్వనాథ్, గణేష్, అశోక్, విజయ్ లు ముందుండి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తిశ్రద్ధలతో జరిగిన ఈ వేడుకలో పట్టణ ప్రజలు విశేషంగా పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

రావి ఆకుపై నేతాజి సుభాష్ చంద్రబోస్ చిత్రం

కర్నూలు సీటీ, జనవరి 22, ప్రభాతవార్త; భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో ఆజాద్ హింద్ ఫౌజ్ అనే సైన్యాన్ని స్థాపించి బ్రిటీష్ సామ్రాజ్య వాదులకు ముచ్చెమటలు పట్టించిన స్వతంత్ర సమరయోధుడు నేతాజి సుభాష్ చంద్రబోస్ జయంతి జనవరి 23 న పురస్కరించుకొని పట్టణంలోని అమరావతి నగర్ లో నివాసముంటున్న సెంట్రింగ్ మేస్త్రీ యం.నరసింహులు, యం.దేవికల పెద్ద కుమారుడు నెహ్రూ మెమోరియల్ మున్సిపల్ ఉన్నత పాఠశాల 8వ తరగతి ఏ విభాగం లో చదువుతున్న యం.ఈరన్న రావి ఆకుపై నేతాజి సుభాష్ చంద్రబోస్ చిత్ర పటం ఆకృతిని తయారుచేసి అబ్బురపరిచాడు. పాఠశాల మండల విద్యాధికారి 2 శ్రీనివాసులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థి యం.ఈరన్న ను డ్రాయింగ్ ఉపాధ్యాయుడు ఎన్. కీర ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థి ఈరన్న మాట్లాడుతూ డ్రాయింగ్ ఉపాధ్యాయుడు యన్.కీర ప్రత్యేక శిక్షణతో ఈ చిత్రాన్ని చేశానని, ఈ చిత్రం చేయడానికి 2 గంటల సమయం పట్టిందని తెలిపాడు. అనంతరం డ్రాయింగ్ ఉపాధ్యాయుడు యన్. కీర మాట్లాడుతూ విధ్యార్థులలోని సృజనాత్మకతను నైపుణ్యాన్ని వెలికితీసేందుకు మరియు స్వతంత్ర సమరయోధుల గురించి తెలియజేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేస్తుంటామని తెలిపారు.

బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యం

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ

హాలహర్వి, జనవరి 22, ప్రభాతవార్త; బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని నిట్రవట్టి గ్రామంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ దేశాన్ని అభివృద్ధి చేసి ప్రపంచంలో భారత దేశాన్ని అగ్రగామిగా నిలిపారని ఆయన కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోడీ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఆలూరు నియోజకవర్గంలో బీజేపీ బలోపేతం కోసం కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ అభివృద్ధి కోసం కష్టపడే నాయకులకు, కార్యకర్తలకు బీజేపీ అండగా ఉంటుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆలూరు నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేసి జెండా ఎగుర వేస్తామన్నారు. అనంతరం నిట్రవట్టి గ్రామంలో వడ్డే సురేష్ ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ సమక్షంలో 50 కుటుంబాలు బీజేపీలో చేరాయి. వారికి జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి హుసేని, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటరాముడు, జిల్లా కిసాన్‌మోర్చా అధ్యక్షుడు బసవరాజు, బీజేపీ నాయకులు గుమ్మనూరు నారాయణ, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు

లక్ష్మాపురం యుపిపాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓలు

పగిడ్యాల, జనవరి 22, ప్రభాతవార్త : పగిడ్యాల మండలం లక్ష్మాపురం యూపి (తెలుగుమీడియం) పాఠశాలను గురువారం మండల విద్యాశాఖాధికారులు పి.సుభాన్, వై.మురళీమోహన్‌రెడ్డి తనిఖీ చేశారు. వార్షిక తనిఖీ లోభాగంగా రికార్డులను పరిశీలించారు. తరగతిని గదులను పరిశీలించారు. విద్యార్థుల బోధనపై పాఠాలు చదివించి వారిసామార్థ్యాన్ని పరిశీలించారు. విద్యార్థుల పాఠశాల హాజరు, విద్యార్థుల నమోదు పరీక్షల వివరాలు, మధ్యాహ్నభోజన పథకం మండల విద్యాశాఖాధికారులు పి.సుభాన్, వై.మురళీమోహన్‌రెడ్డి పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.

క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతగా ఇంగళదహాల్ కేసీటీఆర్ జట్టు

హొళగుంద, జనవరి 22, ప్రభాతవార్త; ఇంగలదహాల్ గ్రామంలో క్రికెట్ ఆటగాళ్లు దూత రాజు, కిట్టి ఇద్దరు కూడా మంచి ఆటగాళ్లు, అందరితో ఆప్యాయంగా ఎన్నో క్రికెట్ టోర్నమెంట్‌లు విజయవంతంగా నిర్వహించిన వారు మా మృాద్య లేకపోయినా వారి జ్ఞాపకాలు మా మధ్య ఉంటాయచని వారి పేరుపై క్రికెట్ టోర్నమెంట్‌ను ఈనెల 13న ప్రారంభించారు. దాదాపుగా 10 జట్లు ఈ క్రికెట్ టోర్నీలో పాల్గొన్నయని, ఇందులో ఫైనల్‌లో బదినేహాల్, ఇంగలదహాల్ జట్లు తపడగా ఇంగలదహాల్ జట్టు విజయం సాధించిందని నిర్వాహకులు తెలిపారు. మొదట బ్యాటింగ్ చేసిన ఇంగలదహాల్ జట్టు 129 పరుగులు చేయగా బదినేహాల్ జట్టు 66 పరుగులు చేసి రన్నరప్‌గా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మల్లికార్జున, ఉప సర్పంచ్ మహంతేష్, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు రాజశేఖర్, కేసీ తిమ్మారెడ్డి, యూత్ అసోసియేషన్ సభ్యులు ఆర్గనైజర్ రాజు పాల్గొన్నారు.

ఆదోని జిల్లా కోసం "ఈ నెల 24 న బంద్"

పత్తికొండ రూరల్, జనవరి 22, ప్రభాతవార్త : ఆదోని జిల్లా గా ప్రకటించాలని కోరుతూ పత్తికొండ, ఆదోని, ఆలూరు, ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గాలలో ఈనెల 24 న చేపట్టే బంద్ లో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని ఆదోని జిల్లా సాధన సమితి జేఏసీ నాయకులు నూర్, అయ్యాలప్ప ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం వైయస్సార్సీపి పత్తికొండ మాజీ శాసనసభ్యురాలు కంగాటి శ్రీదేవి ని కలిసి ఈనెల 24న జరిగే బంద్ కు మద్దతు ఇవ్వాలని కోరారు. ఐదు నియోజకవర్గాలు అభివృద్ధిలో వెనుకబడి ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదోని జిల్లాగా ప్రకటించి నియోజకవర్గాల అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదోని జిల్లా సాధన సమితి జేఏసీ నాయకులు షకీల్, జయరాముడు, రాముడు తదితరులు పాల్గొన్నారు జయరాముడు, అహమ్మద్, రాముడు తదితరులు పాల్గొన్నారు

పామయ్యతాత తిరుణాల ఉత్సవాలను విజయవంతం చేయండి

వెలుర్తి, జనవరి 22, ప్రభాతవార్త : మండలంలోని బొమ్మిరెడ్డిపల్లి గ్రామంలో ఈనెల25నుంచి 27వరకు నిర్వహించే పామయ్యతాత తిరుణాల ఉత్సవాలకు జిల్లా, మండల తెదేపా నాయకులు, కార్యకర్తలు, రైతులు,గ్రామప్రజలు హాజరై విజయవంతం చేయాలని జిల్లా తెదేపా నాయకులు, మాజీ ఎంపిపి శైలజసుబ్బ రాయుడు అన్నారు. ఆయన గురువారం తన స్వగృహంలో నాయకులతో కలిసి ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. సుబ్బరాయుడు మాట్లాడుతూ ఈనెల25న పామయ్యతాత తిరుణాల ఉంటుందన్నారు. స్వామి వారికి పూజ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అదేరోజు రాత్రి సప్తమాంకములు నాటక ప్రదర్శన రంగస్థల కళాకారులచే నిర్వహిస్తున్నామన్నారు. 26న ఒంగోలుజాతి కోడెల బండలాగుడు పోటీలు నిర్వహించనున్నామన్నారు. మొదటిబహుమతి రూ.50వేలు, రెండో బహుమతి రూ.40వేలు, మూడోబహుమతి రూ.30వేలు, నాలుగోబహుమతి రూ.20వేలు, ఐదోబహుమతి రూ.10వేలు, ఆరోబహుమతి రూ.8వేలు, ఎడోబహుమతి రూ.5వేలు నగదును దాతలచే ఏర్పాటుచేశామన్నారు. ఈ పోటీలకు పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు, కర్నూలు రేంజ్ డిఐజి కోయప్రవీణ్, డిఐజి(కర్నూలు జిల్లా ఇంచార్జ్ ఎస్పీ) విక్రాంత్‌పాటిల్, మాంటిస్సోరి కర్నూలు విద్యాసంస్థల నిర్వాహకులు క్రిష్ణమోహన్ ముఖ్యఅతిథులుగా హాజరవుతున్నారన్నారు. 27న గిరక బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. మొదటిబహుమతి రూ.20వేలు, రెండోబహుమతి రూ.10వేలు, మూడోబహుమతి రూ.5వేలు నగదును విజేతలకు దాతలచే ఇవ్వబడునన్నారు. పోటీలలో పాల్గొనేవారు కళ్యాణ్ 8328252686, శ్రీనాథ్ 95024447140, నాగరాజు 9676515456 అను నెంబర్లకు సంప్రదించాలన్నారు. మాజీ ఎంపిపి శైలజసుబ్బరాయుడు, గ్రామప్రజలతో కలిసి నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాతెదేపా నాయకులు సుబ్బరాయుడు, నాయకులు రామాంజనేయులు, కోదండపాణి, కళ్యాణ్, శ్రీనాథ్, నాగరాజు, భరత్ పాల్గొన్నారు.

అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తా..!

దేవనకొండ, జనవరి 22, ప్రభాతవార్త;

గత పాలకుల మాదిరిగా కాకుండా మండల టీడీపీ కార్యకర్తలకు, నాయకులకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి అన్నారు. గురువారం దేవనకొండలో సింగిల్‌విండో సొసైటీ చైర్మన్ రాజశేఖర్‌గౌడ్ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్, ఆలూరు జనసేన పార్టీ ఇన్‌చార్జి తెర్నెకల్ వెంకప్పతో కలిసి పాల్గొన్నారు. టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశాల్లో ఆమె మాట్లాడారు. టీడీపీ పార్టీలో గ్రూపు విబేధాలకు తావివ్వకుండా కలిసికట్టుతో కార్యకర్తలు, నాయకులు ఉండి రానున్న స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలన్నారు. టీడీపీ పార్టీ అభివృద్ధికి పనిచేసే ప్రతి నాయకుడిని గుర్తించి సరైన గుర్తింపు తెచ్చేలా కృషి చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లేలా ప్రతిఒక్క

మున్సిపాలిటిల్లో.. పారిశుద్ధ్యం మెరుగుపడాలి

– అన్నక్యాంటీన్లను పటిష్టంగా నిర్వహించాలి
– జిల్లాలో గంజాయి మాధకద్రవ్యాలను పూర్తిగా నివారించాలి
– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల, జనవరి 22, ప్రభాతవార్త ప్రతినిధిః

జిల్లాలోని అన్ని మున్సిపాల్టిల్లో పారిశుద్ధ్యం మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయ్ ఆనంద్ ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లలో పారిశుద్ధ్యం, అన్నక్యాంటీన్ల నిర్వహన సంక్షేమ వసతి గృహాల నిర్వహణ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో విడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. నంద్యాల జిల్లా కలెక్టరేట్లోని విడియోకాన్ఫరెన్స్

హాల్ నుంచి జిల్లా కలెక్టర్ జి రాజకుమారి, జేసీ కొల్లా బత్తుల కార్తీక్ తదితర అధికారులు పాల్గొన్నారు. విడియోకాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మున్సిపాల్టిల్లో మున్సిపల్ కమిషనర్లు పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టిసారించి పారిశుద్ధ్య నివారణలో నంద్యాల జిల్లాను మొదటిస్థానంలో నిలపాలన్నారు. అన్న క్యాంటీన్లను పటిష్టంగా నిర్వహించి ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం రుచికరమైన నాణ్యమైన భోజనం ప్రజలకు అందించేందుకు చూడాలన్నారు. అన్నక్యాటీన్లల్లో ఎప్పటికప్పుడు పరిశుభ్రతను పాటిస్తు ఉండాలన్నారు. జిల్లాలో యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా గంజాయి, మాధవద్రవ్యాలను పూర్తిగ నివారించాలన్నారు. వివిధ ప్రాంతాల నుంచి దిగుమతి అయ్యే గంజాయి, గుట్కా తదితర మత్తు పదార్థాలను నియంత్రించేందుకు పోలీసులతో పాటు సంబంధిత శాఖల అధికారులు పటిష్టచర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదానికి గురై పూర్తిగా కాలిపోయిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు

– 36 మంది సురక్షితం.. ముగ్గురు మృతి, పలువురికి గాయాలు
– సంఘటన స్థలాన్ని పరిశీలించి సహాయ చర్యల్లో పాల్గొన్న జిల్లా ఎస్పీ సునీల్ షౌరాణ్

నంద్యాల, జనవరి 22, ప్రభాతవార్త ప్రతినిధిః

ఆళ్లగడ్డ నంద్యాల జాతీయ రహదారిలో శిరివెళ్ళ సమీపంలో నెలూ ్లరు నుండి 36 మంది ప్రయాణికులతో హైదరాబాద్‌కు వెళ్తున్న ఓ ప్రైవేట్ ట్రావెల్ బస్సు శిరివెళ్ళ మెట్ట వద్ద బుధవారం అర్ధరాత్రి సమయంలో బస్సు టైర్ పేలడంతో అదుపుతప్పి డివైడర్‌మీదుగా దూసుకెళ్లి రోడ్డు అవతలివైపు ఎదురుగా వస్తున్న లారీని ఢీకొని దగ్ధంమైంది. ఈఘనటలో ముగ్గురు మృతిచెందగా 36 మంది సురక్షితంగా బయటపడగా పలువురికి

గాయాలు అయ్యాయి. ప్రమాదం జరిగిన తరా ్వత బస్సుకు మంటలు వ్యాపించగా ఆదారిన వెళ్తున్న డీసీఎం డ్రైవర్ వాహనాన్ని ఆపి బస్సు అద్దాలు పగలగొట్టడంతో ప్రయాణిలు ప్రాణాలతో బయటపడ్డారు. ప్రమాద సంఘటన తెలుసుకున్న జిల్లా ఎస్పీ సునీల్ షౌరాణ్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించి సహాయ చర్యల్లో పాల్గొన్నారు. అక్కడి ప్రయాణికులతో మాట్లాడి కేసు నమోదుచేయడంతో పాటు దర్యాప్తు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్ యుగంధర్ బాబు, ఆళ్లగడ్డ డిఎస్పీ ప్రమోద్, పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నియోజకవర్గంలో వైసిపిని మరింత బలోపేతం చేస్తాం : కంగాటి శ్రీదేవి

పత్తికొండ రూరల్ జనవరి 22 ప్రభాతవార్త :

పత్తికొండ నియోజకవర్గం లో గ్రామ గ్రామాన సచివాల పరిధిలో క్లస్టర్ను ఏర్పాటు చేసి ప్రతి క్లస్టర్ కు ఒక కమిటీని నియమించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం ఒకచేస్తామని మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. గురువారం పత్తికొండలోని ఆమె స్వగృహంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తల సమావేశంలో పార్టీ బలోపేతానికి చేయవలసిన విధి విధానాలను చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సేవాభావంతో ప్రజలకు అందు బాటులో ఉండి వైఎస్సార్ సీపీ పార్టీ అభివృద్ధి, గ్రామ అభివృద్ధి కోసం పనిచేసే కార్యకర్తలకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు , పత్తికొండ ఎంపీపీ నారాయణదాసు, వైఎస్ఆర్సిపి పత్తికొండ మండల కన్వీనర్ నాగ రాజు, వైఎస్ఆర్సిపి మైనార్టీ నాయకులు,నాయకులు పాల్గొన్నారు.

వాస్తవాలను ప్రచురించే పత్రికలకే మనుగడ

– వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాద ఆచారి

కౌతాళం రూరల్, జనవరి 22, ప్రభాతవార్త;

వాస్తవాలను ప్రచురించే పత్రికలకే మనుగడ సాధ్యమని, వార్తా జాతీయ దినపత్రిక వాస్తవాలను ప్రచురిస్తూ ప్రజల్లో చెరగని ముద్ర వేసుకుందని వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాద ఆచారి పేర్కొన్నారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో గురువారం నూతన సంవత్సర వార్తా దినపత్రిక క్యాలెండర్‌ను కౌతాళం మండల వార్తా జాతీయ దినపత్రిక రిపోర్టర్ కాకం రామాంజినేయులు అధ్యక్షతన ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాద ఆచారి మాట్లాడుతూ పత్రికల వల్లే ప్రపంచం నలుమూలల జరుగుతున్న అన్యాయం, విషయాలు తెలుస్తున్నాయన్నారు. అన్యాయాలను అడ్డుకట్ట వేసేందుకు పత్రికలు కృషి చేస్తున్నాయన్నారు. వార్తా దినపత్రిక ప్రజలకు చేరువయ్యిందని, పత్రికల్లో ప్రచురించే ఎన్నో విషయాలు ప్రజలకు విజ్ఞానాన్ని అందిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాల్‌దినకర్, ఉప సర్పంచ్ సక్రి తిక్కయ్య, వార్డు మెంబర్ రామకృష్ణ, సుగూరప్ప ధని, సక్రి శ్రీరామ్, ఎన్టీఆర్ నగర్ బాషా, బడేసాబ్, సోషల్ మీడియా మండల కన్వీనర్ ఖాదర్‌లింగ, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాఠశాల వద్ద ధుర్గంధభరితమైన మురుగునీరు గుంత

ఆలూరు,జనవరి 22,ప్రభాతవార్త:

పట్టణంలోని ప్రముఖ సెయింట్ జాన్స్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్ వద్ద మురుగు నీరు గుంత (డ్రైనేజీ) ధుర్గంధభరితంగా ఉన్న ఎవు పట్టించు కోక పోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాల ప్రధాన గేటుకు అత్యంత సమీపంలో చాల లోతు గల మురుగునీరు గుంత నుండే వచ్చే వాసనకు విద్యార్థులు పరుగెత్తి లోపలకి పోతున్నారు. ఇందులో ఏ మాత్రం తోసులాటలో అదమరిస్తే గుంతలో పడాల్సిందే. గత కొన్ని నెలలుగా ఉన్న పాఠశాల యాజమాన్యం ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంతో గుంత ప్రమాదకరంగా మారింది. ద్విచక్ర వాహనాల మీద విద్యార్థు లను వదిలేందుకు వస్తున్న తల్లిదండ్రులు సాఠశాల యాజమాన్యా నికి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కావున ఎలాంటి ప్రమాదాలు జరగక ముందే పాఠశాల యాజమాన్యం, లేదా గ్రామ పంచాయితీ అధికారులైన స్పంధించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరారు.

వైసీపీ మైనారిటీ నాయకుడి మృతికి నివాళి

బనగానపల్లె జనవరి 22 ప్రభాత వార్త :

బనగానపల్లె పట్టణం కొండపేట కు చెందిన వైఎస్సార్సీపీ మైనారిటీ నాయకుడు సజ్జాద్ హుస్సేన్ (51సంవత్సరాలు) హైదరాబాద్ ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది.మాజీ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి గురువారం వారి స్వగృహానికి వెళ్లి మృతదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి మాట్లాడుతూ సబ్జాత్ హుస్సేన్ మృతి వైయస్సార్ పార్టీకి తీరని లోటు అని పేర్కొన్నారు మా కుటుంబంతో ఎంతో సన్నితంగా ఉండేవారని ఆ కుటుంబానికి అండగా ఉంటామని వారి కుటుంబ సభ్యులను ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఆయన వెంట వైఎస్ ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం సృష్టిస్తున్న సంపద.. కూటమి నేతల జేబులు నింపేందుకే

– మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి

నంద్యాల, జనవరి 22, ప్రభాతవార్త ప్రతినిధిః

కూటమి ప్రభుత్వం సృష్టిస్తున్న సంపద రాష్ట్ర అభివృద్ధికి కాదని ఆది కూటమి నేతల జేబులు నింపేందుకే అని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిశోర్‌రెడ్డి విమర్శించారు. వైఎస్సార్‌సీపీ నంద్యాల నియోజకవర్గస్థాయి సంస్థాగత నిర్మాణ సమావేశం మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి ఆధ్వర్యంలో సూరజ్‌గ్రాండ్ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. సమావేశానికి పరిశీలకులుగా ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి, భూమా కిశోర్‌రెడ్డిలు హాజరయ్యారు. వీరితో పాటు నియోజకవర్గ వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అదేశాల మేరకు పార్టీ సంస్థాగతంగా బలోపేతం అయ్యేందుకు ప్రతిఒక్కరం కష్టపడి పనిచేయాలని అలాగే కూటమి వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకువచ్చి కూటమి నేతల ఆరాచకాలను ఎదుర్కొవాలని ప్రతికార్యకర్తకు పార్టీ నేత వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి తాము అన్నివేళల అండగా ఉంటామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలన్నారు. సమావేశంలో కూటమి ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో వైసీపీ నేతలు ధ్వజమెత్తారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అధికారంలో ఉండగా పార్టీలకతీతంగా ప్రజలకు న్యాయం చేశారని కానీ ఇప్పుడు ఎన్నడు లేనివిధంగా కూటమి ప్రభుత్వంలో నేతలు ఆరాచకపాలన చేస్తున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో

రైతులకు యూరియా పంపిణిలో కూడ రాజకీయాలు అంటగట్టి తీరని అన్యాయం చేస్తున్నారని రాజకీయాల పేరు చెప్పుకునే రేషన్ డీలర్, పొదుపు లీడర్లను, అంగన్‌వాడీ పోస్టులను అమ్ముకుంటూ సొమ్ముచేసుకుంటున్నారని అరోపించారు. కూటమి నేతలు ఒక్కటే గుర్తుపెట్టుకోవాలని భూమి గుండ్రంగా ఉంటుందని అది రేపు మావైపు రాక తప్పదని తాము అధికారంలోకి వచ్చాక ఏవరిని వదలిపెట్టె ప్రసక్తి ఉండదన్నారు. అఖరికి మహిళలపై కూడ అక్రమ కేసులు పెట్టడం దుర్మార్గమన్నారు. ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ పేరుతో రాష్ట్రంలో మద్యం ఏరులై పారించి గ్రామాల్లో అశాంతి రాజేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. దారుణం ఏమిటంటే మహిళా ఎస్ఐ తన విధులు నిర్వహిస్తే ఆమెపైనే దాడులకు పాల్పడడం ఏమిటని కూటమి పెద్దలను ప్రశ్నించారు. రాష్ట్ర హోంమంత్రి, ముఖ్యమంత్రి ఏమిచేస్తున్నారని మండిపడ్డారు. నియోజకవర్గ పరిశీలకులు భూమా కిశోర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉండేది కూటమి కాదు బందిపోట్ల రాజ్యమని ప్రజల నుండి దోచుకుంటున్న వారిని బందిపోట్లని అంటామన్నారు. ఈప్రభుత్వంలో ఏ పనికావాలన్నా కమిషన్ ఇవ్వనిదే పనులు కావడం లేదన్నారు. న్యాయశాఖ మంత్రి ఇలకాలో న్యాయమే లేదని మట్టి, ఇసుక, మద్యం ఇతర పనుల్లో ప్రజల నుండి అక్రమంగా దోచుకుంటున్నారే తప్ప ప్రజలకు మేలు చేయడం లేదనన్నారు. సమావేశంలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ పీపీ నాగిరెడ్డి, రాష్ట్ర కార్యదరు ్శలు దేశం సుధాకర్‌రెడ్డి, పిపి మధుసూధన్‌రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబరు సాయినాథ్‌రెడ్డి, జాయింట్ సెక్రెటరీ జివి రమణ, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, రైతువిభాగం అధ్యక్షులు బెక్కం రామసుబ్బారెడ్డి, వైసీపీ నాయకులు ప్రహ్లాదరెడ్డి, ఎంపీపీలు శెట్టి ప్రభాకర్, ఆర్థర్ సైమన్, సోమశేఖర్‌రెడ్డి, దాల్‌మిల్ అమీర్, డా.సుబ్బారెడ్డి, మున్సిపల్ వింగ్ అధ్యక్షులు టివై శివయ్య, పురుశోత్తమ్‌రెడ్డి, అనిల్ అమృత్‌రాజ్,దితరులు పాల్గొన్నారు.

రెవిన్యూ క్లినిక్ అర్జీలు పెండింగ్ లేకుండా పరిష్కరించాలి

– పట్టాదారు పాసుపుస్తకాల పంపిణిలో సమస్యలు రాకూడదు
–జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్

నంద్యాల, జనవరి 22, ప్రభాతవార్త ప్రతినిధిః

రెవిన్యూ క్లినిక్ అర్జీలు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ పేర్కొన్నారు. గురువారం జేసీ కలెక్టరేట్‌లోని వీసీ హాల్ నుంచి రెవిన్యూ క్లినిక్, పట్టాదారు పాసు పుస్తకాలు, రీ సర్వే స్టేటస్, పీజీఆర్ఎస్ రిఓపెన్ అర్జీలు, జాయింట్ ఎల్‌పిఎంలు తదితర అంశాలపై నంద్యాల డివిజన్ ఆర్డీఓ, తహశీల్దార్‌లు, విఆర్ఓలతో విడియో కాన్ఫరెన్ ్స ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవినూ ్య క్లినిక్ కార్యక్రమంలో వచ్చిన ఆర్జీలను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. రైతుల

భూ సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా రెవిన్యూ క్లినిక్ కార్యక్రమం ద్వారా భూ సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. రెవిన్యూ అధికారులు, సిబ్బంది బాధితులను పదేపదే కార్యాలయాల చుట్టు తిప్పుకోకుండా ఎప్పటికప్పుడు భూ సమస్యలను పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. పట్టాదారు పాసు పుస్తకాల పంపిణిలో రైతుల నుంచి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఆర్డీఓ, తహశీల్దార్ తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు కుల దృవీకరణ పత్రాలు వివిధ సమస్యలపై తహశీల్దార్ కార్యాలయానికి అందజేసిన అర్జీలు పెండింగ్ లేకుండా పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్లకుండా పరిష్కరించాలన్నారు. రి ఓపెన్ అయిన అర్జీలపై దృష్టిసారించి బాధితులకు నాణ్యమైన పరిష్కార నివేదిక అందజేసి అర్జీలను క్లోజ్ చేయాన్నారు. ఈకార్య క్రమంలో పలు రెవిన్యూ అంశాలపై జేసి రెవిన్యూ అధికారులకు కులంకుశంగా వివరించి దిశా నిర్దేశం చేశారు. ఈకార్యక్రమంలో డిఆర్వో రామునాయక్, ల్యాండ్ అండ్ సర్వే ఏడి, విఆర్వోలు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

అక్షర శక్తిపీఠం.. కొలనుభారతి

– సప్తనదుల సంగమక్షేత్రం జ్ఞానప్రదాయని నిలయం
–నేడే వసంత పంచమి వేడుకలు

కొత్తపల్లె, జనవరి 22, ప్రభాతవార్తః

అక్షర రూపే వెలిగే ఆ తల్లి జ్ఞాన ప్రదాయిని నల్లమల అడవి ప్రాంతంలోని పచ్చని ప్రకృతి ఒడిలో సప్తనదుల సవ్వడి మధ్య కొలువైన కొలనుభారతి క్షేత్రం అధ్యాత్మిక శోభతో వీరాజిల్లుతుంది. మాఘశుద్ధ పంచమి (వసంత పంచమి) పర్వదినాన్ని పురస్కరిం చుకొని చదువుల తల్లి జన్మదినోత ్సవ వేడుకలకు సర్వం సిద్ధమయింది. ఏపీలోని ఏకైక సరస్వతీ క్షేత్రంగా పేరుగాంచిన ఈ ఆలయం భక్తుల రాకకోసం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. శ్రీశైల దత్తతతో కొత్త వెలుగులు దశాబ్దాల కాలంగా సరైన సౌకర్యాలు లేక వెనకబడిన ఈక్షేత్రానికి ఇటీవల శ్రీశైలం దత్తత తీసుకోవడంతో పూర్వ వైభవం లభించింది. తొలిసారిగా శ్రీశైల ఈవో శ్రీనివాసరావు పర్యవేక్షణలో అత్యంత భారీస్థాయిలో ఏర్పాట్లు జరిగాయి.

నేటి వేడుకలుః వేకువజామున 4 గంటలకు సుప్రభాత సేవతో ఆలయ తలుపులు తెరుస్తారు. ఉదయం 5.20 గంటల శ్రీశైలం దేవస్థానం తరుపున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. 6 గంటల నుంచి భక్తులకు ఉచిత దర్శనం కల్పిస్తారు.

అక్షరాభ్యాసాలుః తమ పిల్లలకు విద్యాబుద్ధులు కలగాలని కోరుకునే తల్లిదండ్రుల కోసం భారీ ఎత్తున సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించనున్నారు.

పురాణగాథః ఆగస్త్యుని తపఃఫలంః ఈక్షేత్రం అవిర్భావం వెనక అద్భుతమైన చరిత్ర ఉంది. పురాణాల ప్రకారం ఆఘుఘ్య మహర్షి కాశీ క్షేత్రాన్ని వీడి దక్షిన పాతానికి వచ్చినప్పుడు నల్లమలలోని అడవుల్లో ప్రశాంతతకు మగ్దుడై ఇక్కడ తపస్సు అచరించాడు.

సప్తనదుల రహస్యంః మహర్షి తపస్సుకు మెచ్చిన అమ్మవారు తన అక్షర శక్తితో ఏడు ప్రవాహాలను (శివ, శక్త, పాపనాశిని వంటి సప్తనదులు) ఇక్కడ ఉద్భవింపచేసిందని ప్రతీతి. ఆ ఏడు వాగులు కలిసే ఒక కొలనుగా ఏర్పడడంతో ఈ క్షేత్రానికి కొలనుభారతి అని స్థిరపడింది.

చారిత్రక సాక్ష్యంః ఇక్కడి విగ్రహాన్ని ఆగస్త ్యుడే ప్రతిష్టించారని ద్వాపర యుగంలో పాండవులు ఇక్కడ పూజలు చేశారని స్థానికులు చెబుతుంటారు. ఆదిశంక రాచార్యులు ఇక్కడ శ్రీచక్రాన్ని ప్రతిష్టించడం విశేషం.

సౌకర్యాలు భక్తులకు భరోసాః భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.

అన్నప్రసాదంః వచ్చే ప్రతిభక్తునికి ఉచితంగా అన్న ప్రసాద వితరణ, మంచినీటి సరఫరా అత్యవసరసేవల కోసం ప్రత్యేకంగా ప్రాథమిక చికిత్స కేంద్రాల ఏర్పాటు

మౌనభారతిః వాక్కుకు అదిదేవత అయిన అమ్మవారిని ఇక్కడ కొంతసేపు మౌనంగా ప్రార్థించడం వల్ల ఏకాగ్రత పెరుగుతుంది.

క్షేత్రానికిచేరుకునే మార్గాలుః కొలనుభారతి క్షేతం నంద్యాల నుంచి సుమారు 60 కిలోమీటర్లు. ఆత్మకూరు నుంచి 15 కిలోమీటర్ల దూరం, కర్నూలు నంద్యాల నుంచి ఆత్మకూరు వెళ్లే బస్సులు నిరంతరం ఉంటాయి. వసంత పంచమి సందర్భంగా ఆత్మకూరు, నంద్యాల డిపోల నుండి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతుంది. ప్రకృతి ఒడిలో అధ్యాత్మిక పరిమళాల మధ్య కొలువైన కొలనుభారతి, అజ్ఞానపు చీకట్లను తొలగించి అక్షరకాంతులు నింపే దివ్యధామం, చదువుల ఆశీస్సుల కోసం తరలివచ్చే భక్తులతో ఈపుణ్యక్షేత్రం నేడు కిటకిటలాడనుంది.

పోలీసులతో భద్రత ఏర్పాట్లుః వసంత పంచమికి భక్తులకు ఇబ్బందులు లేకుండా ఒక డిఎస్పీ, ఇద్దరు సిఐలు,70 మంది పోలీస్ సిబ్బందితో భద్రత ఏర్పాట్లు చేసినట్లు కొత్తపల్లి ఎస్ఐ జయశేఖర్ తెలిపారు.

పీక్ క్యాప్ లతో.. అటవీ శాఖకు అరుదైన గౌరవం

: అటవీ శాఖలో ప్రతి ఉద్యోగి యూనిఫామ్ దుస్తులను గౌరవించాలి
: వన్యప్రాణి డిప్యూటీ డైరెక్టర్ విగ్నేష్ అప్పావో

ఆత్మకూరు జనవరి 22 ప్రభాతవార్త

ఆత్మకూరు వన్యప్రాణి అటవీ డివిజన్ పరిధిలో విధులు నిర్వహిస్తూ అడవి సంపద, పెద్ద పులుల సంరక్షణ, తోపాటు పర్యావరణం కాపాడుతూ విధి నిర్వహణలో ముందుకెళ్తున్న ఎఫ్బి ఓ, ఏపీఓలకు, ప్రజల్లో అరుదైన గౌరవం ఉండే విధంగా ఆత్మకూరు వన్యప్రాణి డిప్యూటీ డైరెక్టర్ విగ్నేష్ అప్పావో,తో గురువారం పట్టణంలోని వన్యప్రాణి డివిజన్ కార్యాలయంలో ఆత్మకూరు జూనియర్ ఫారెస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో 2026 సంవత్సరం నూతన క్యాలెండర్, డైరీలను, ఆవిష్కరించారు ముందుగా అటవీశాఖ బీట్ అధికారులకు, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్లకు, పిక్ క్యాప్, లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆత్మకూరు జూనియర్ ఫారెస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు అనిల్ కుమార్ మాట్లాడుతూ అటవీ శాఖలో 1989 సంవత్సరంలో జీవో..10551/(/981 అమలు చేయడం డిప్యూటీ డైరెక్టర్ విగ్నేష్ అప్పావో కు సాధ్యమైందని తెలియజేశారు అటవీ శాఖలో ప్రతి ఉద్యోగి యూనిఫామ్ దుస్తులను ధరించి ప్రజల్లో ఉంటే అరుదైన గౌరవం అటవీశాఖ ఉద్యోగులకు వస్తుందని వివరించారు అటవీశాఖ ఉద్యోగుల సమస్యలపై

పరిష్కరిస్తూ విధి నిర్వహణలో అన్ని విధాలుగా అటవీశాఖ సిబ్బందికి తోడ్పాటు అందిస్తున్న ఆత్మకూరు వన్యప్రాణి డిప్యూటీ డైరెక్టర్ విగ్నేష్ అప్పావో కు, ఆత్మకూరు జూనియర్ ఫారెస్ట్ అసోసియేషన్ తరపున ప్రత్యేక అభినందనలు తెలియజేశారు వీరి వెంట.. జూనియర్ ఫారెస్ట్ అసోసియేషన్ కమిటీ సభ్యులు వైస్ ప్రెసిడెంట్, సయ్యద్ పీరా, సెక్రెటరీ ఎస్. జెడ్. తాహిర్ అహ్మద్, ఆర్గనైజర్ సెక్రెటరీ కావేరి, జాయింట్ సెక్రెటరీ తమ్మిశెట్టి కుమార్, ట్రెజరర్ ఆబిదా, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

కార్మికులు, ప్రైవేట్ ఉద్యోగులకు ఈఎస్ఐ-ఈపిఎఫ్ తప్పనిసరి

: ప్రైవేట్ యాజమాన్యాలు బాధ్యతగా ఉండాలి
: జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్

కర్నూలు, జనవరి 22, ప్రభాతవార్త :

జిల్లాలోని అర్హులైన కార్మికులు, ప్రైవేట్ ఉద్యోగులకు ఈఎస్ఐ, ఈపిఎఫ్ ప్రయోజనాలు అందేలా సంబంధిత యాజమాన్యాలు బాధ్యతాయుతంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ. సిరి స్పష్టం చేశారు. ఈపిఎఫ్ పరిధిలోని ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన పథకం కింద కార్మికులు, ప్రైవేట్ ఉద్యోగులను తప్పనిసరిగా నమోదు చేసి వారికి సామాజిక భద్రత కల్పించాలని సూచించారు. గురువారం కలెక్టరేట్‌లో వివిధ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులు, ప్రైవేట్ ఉద్యోగులను ఈఎస్ఐ, ఈపిఎఫ్ మరియు ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన కింద నమోదు చేయడంపై జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రైవేట్ యాజమాన్యాలు తమ పరిధిలో పనిచేస్తున్న అర్హులైన కార్మికులు, ఉద్యోగులను సంబంధిత పథకాల కింద తప్పనిసరిగా నమోదు చేయించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈఎస్ఐ, ఈపిఎఫ్ మరియు ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజనల కింద కార్మికుల నమోదు కార్యక్రమంలో మరింత పురోగతి సాధించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ పథకాల ద్వారా కార్మికులు, ప్రైవేట్ ఉద్యోగులకు సామాజిక భద్రత, వైద్య సౌకర్యాలు, ఉపాధి భరోసా లభిస్తాయని తెలిపారు. పథకాల ప్రయోజనాలపై సంస్థల ప్రతినిధులకు విస్తృత అవగాహన కల్పిస్తూ, నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఒక్క అర్హుడైన కార్మికుడు కూడా పథకాల పరిధి నుంచి మిగలకుండా అన్ని శాఖలు సమన్వయంతో పర్యవేక్షణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కార్మిక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, ఉపాధి కల్పన అధికారి దీప్తి, డిఈఓ సుధాకర్, ఈపిఎఫ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ మధుసూదన్ రావు, ఈఎస్ఐ అధికారి దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా సిఎం సహాయనిధి

ప్యాపిలి జనవరి22 ప్రభాతవార్త:

పేదల ఆరోగ్యానికి సిఎం సహాయనిధి అండగా నిలుస్తుందని డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి అన్నారు. మండలంలోని ఎన్. రాచర్ల గ్రామానికి చెందిన రంగాపురం అకీబ్ అనే వ్యక్తి స్టెమ్ సెల్స్ రక్త కణాల వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. అకిబ్ వైద్యం కోసం ముఖ